తెలంగాణ పర్యాటక విధానం భేష్



TV3 CHANNEL
ఆతిథ్యరంగానికి పెరుగుతున్న ఆదరణ

శుక్రవారం
11 -4 - 2025
సంపుటి : 21 సంచిక : 204
పేజీలు : 12 + 8
వెల : రూ. 6/-

www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



# ఆ ట్యాక్సే వేరు !

## లారీ ఓనర్లపై కొత్తరకం జీఎస్టీ

- ఓవైపు మాఫియా, మరో వైపు రెవెన్యూ
- వసూళ్లపై తగ్గేదేలే.. కట్టకుంటే కదిలేదేలే
- ఇయంఐని మించుతున్న ప్రత్యేక పన్నులు
- తీవ్ర ఆవేదనలో లారీ యజమానులు

ప్రత్యేక ప్రతినిధి, నినాదం :

*సాధారణంగా ప్రొఫెషనల్, కమర్షియల్ మొదలగు ట్యాక్సుల గురించి విని ఉంటారు. తాజాగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ గురించి సైతం తెలుసుకుని ఉంటారు. కానీ పెద్దపల్లి జిల్లాలో వీటన్నింటినీ మించిన మరో సరికొత్త ట్యాక్సు ఆచరణలోకొచ్చింది. దేశంలో నే మునుపెన్నడూలేని విధంగా బూడిద లారీ ఒక్కో ట్రిప్పుపై రూ . 500ల నుండి 300ల ట్యాక్సు విధిస్తున్నారు. అడిగితే బాజాప్తా జిల్లా కలెక్టర్ ఆర్డర్ ఉంది ఖచ్చితంగా కట్టితీరాల్సిందేనని అక్కడి బాధ్యులు చెబుతున్నారు. వెరసీ ఇక్కడి ఓ పాయింట్ వద్ద అప్పటికే తిష్టవేసు కుని ఉన్న లోడింగ్ మాఫియా సైతం ఇదే ఆర్డర్‌ను చూపి ఈ ట్యాక్సు వసూలు చేయటం గమనార్హం. అసలు ఇదేం ట్యాక్సు? ఎక్కడ అమలులోకి వచ్చిందనే పూర్తి వివరాలు తెలియాలంటే పెద్దపల్లికి వెళ్లాల్సిందే...*



ట్యాక్సు బకాయికారణంగా నిలిపివేసిన ఓ కంపెనీకి చెందిన లారీలు

2

**ఇదీ అసలు సంగతి....**
పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీకి చెందిన బూడిద చెరువు వద్ద లోడింగ్ పేరుతో అప్పటికే తిష్టవేసిన మాఫియా ఒక్కో ట్రిప్పుపై రూ 5నుండి రూ 11 వేలు వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్న ట్లుగా సుమారు నెల రోజుల క్రితం రెవెన్యూ అధికారులు సైతం సరికొత్త ట్యాక్సును అమలులోకి తెచ్చారు. అక్కడ గల రెండు పాయింట్లలోని ఓ పాయింటు వద్ద ట్రిప్పుకు రూ 500లు, మరో పాయింటువద్ద రూ 300ల స్పెషల్ ట్యాక్సు విధిస్తున్నారు. ఇదేంటని అడిగితే జిల్లా కలెక్టర్ నుండి ప్రత్యేక ఆదేశం అని చెబుతున్నారు.



స్పెషల్ ట్యాక్సు వసూలు చేస్తున్న అంతర్గాం మండలానికి చెందిన రెవెన్యూ అధికారి

**ఫైనాన్సులు కూడా కట్టలేకపోతున్నాం...**
- లారీ ఓనర్ ప్రశాంత్



అధికారికంగా టెండరు పొంది జీఎస్టీ తదితర పూర్తి రవాణా నిబంధనలు పాటించి లారీలు నడుపుకుంటున్నాం. అయినా ఓ వైపు మాఫియా,మరోవైపు కలెక్టరు పేరు చెప్పి రెవెన్యూ అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలే అప్పులు చేసి కొన్న లారీల ఇయంఐ ఏ కట్టలేక పోతు న్నామంటే వీరిద్దరి ట్యాక్సులు ఆ ఇయంఐల కన్నా ఎక్కువవు తున్నయ్. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా కనికరించి తమపై గల ఈ స్పెషల్ ట్యాక్సు భారాన్ని తొలగించాలని వేడుకుంటున్నాం.



ఒక్కొక్కరిది ఒక్కో బ్రాండ్

## యంగ్ ఇండియా నా బ్రాండ్

### సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ శంకుస్థాపనలో రేవంత్



**రంగారెడ్డి, ఏప్రిల్ 10 (నినాదం) :**
ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్ది మంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుం టున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు... కక్షసాధింపులు

**నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్**



**హైదరాబాద్, (నినాదం):**
ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాల నలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగ తిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండి పడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెర బట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయు వేగంతో ఎస్ఆర్డీపీ పథకం మిగతా 2వ పేజిలో..

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

- వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి
- పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి
- అధికారులకు సూచించిన మంత్రి సీతక్క



హైదరాబాద్, (నినాదం) : బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మిగతా 2వ పేజిలో..

## కాకాణి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**లుకౌట్ నోటీసులు జారీచేసిన పోలీసులు**



నెల్లూరు, (నినాదం):వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్ పోర్టులు, సీపోర్టులకు పోలీసులు మిగతా 2వ పేజిలో..

## జింకలు చనిపోయినా పట్టించుకోరా



2

**చెట్లను నరికివేస్తే చర్యలేవీ**

- కంచగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్, (నినాదం): చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

- హైదరాబాద్‌లో పలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన



2


## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

- ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ
- నివేదిక సమర్పించిన ప్రభుత్వం



**హైదరాబాద్, (నినాదం):**
నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలం గాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధి.కారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. మిగతా 2వ పేజిలో..

## లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతం



5

- నేటినుంచి సలేశ్వరం జాతర
- ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

## విశాఖ మేయర్ పీఠం పోరు

- 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం
- పోటాపోటీగా వైకాపా, టిడిపిల క్యాంపులు
- విదేశాలకు తరలిన కార్పోరేటర్లు

**విశాఖపట్టణం, (నినాదం):**
గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్‌లు నడుపుతున్న



2

## రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

**మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం**



- మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన
- జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు
- చంద్రబాబు హామీలు విస్మరించి అబద్దాలతో కాలక్షేపం
- పాత బీహార్‌లో ఎపి తయారయ్యింది
- కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్

**అమరావతి, (నినాదం) :**
సారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు..

మిగతా 5వ పేజిలో..

### పాక్‌లో దాగివున్న

## ఉగ్రవాదులందరినీ ఏరేయాలి



**న్యూఢిల్లీ, (నినాదం):** ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి అతడిని తీసుకొచ్చారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అతడిని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీంతో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ... తహవ్వూర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది. పాకిస్థాన్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులతో పాటు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హాఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకు న్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేళ్లేనని చెప్పారు. ముంబై దాడిలో 10 మంది ఉగ్రవాదులు ముంబయిలోని వివిధ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 166 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం యావత్ ప్రపంచాన్ని తీవ్ర విషాదానికి గురిచేసింది.

### ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్

# యంగ్ ఇండియా నా బ్రాండ్

రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనేది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమిని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్‌ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడె న్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, దయానంద్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, డిజిపి జితేందర్, శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, అనిల్ రెడ్డి, యంగ్ ఇండియా స్కూల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సి.వి.ఆనంద్, ఉన్నతాధికారులు, యంగ్ ఇండియా స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....

## కక్షసాధింపులు

కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.


## తెలంగాణ పర్యాటక విధానం భేష్

ముంబై : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టు-బడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టు-బడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టు-బడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## విశాఖ మేయర్ పీఠం పోరు

టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు-, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్టు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వలకూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది. మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్ కు నోటీ-సులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

## కాకాణి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు



సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ-, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు- ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్న వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

## జింకలు చనిపోయినా పట్టించుకోరా

హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్యప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది.

లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయా యని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొ ట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఆ ట్యాక్సే వేరు !

### అరుదైన డ్యూటీ... అదనపు వేతనం...

కాగా 8 గంటలకు ఇద్దరు చొప్పున మూడు షిఫ్టులకు గానూ, అంతర్గాం తహసీల్దారు కార్యాలయానికి చెందిన ఆరుగురు రెవెన్యూ సిబ్బంధి రాత్రింబవళ్లూ స్థానిక కుందనపల్లి పాయింటు వద్ద స్పెషల్ డ్యూటీ చేస్తున్నారు. అనధికార రిజిస్టర్ పెట్టి రోడ్డెక్కిన ప్రతీ లారీనుండి రూ 5 నుండి 3 వందలు జబర్దస్తుగా వసూలు చేస్తున్నారు. వెరసీ ఈ స్పెషల్ ట్యాక్సు సదరు తహసీల్దారు బ్యాంకు ఖాతాలోనే జమచేయిస్తున్నారు. కాగా తమను తీసుకున్న ఉద్దేశమేంటి? చేయిస్తున్న పనేంటని ఆ వసూలు పాయింటు వద్ద పనిచేస్తున్న సిబ్బంధి అంటున్నారు. రూ. 6 వేలు అదనంగా ఇచ్చినా, రాత్రీపగలూ నిర్మానుష అడవి రోడ్లపై బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా ఇక తెలంగాణ బాటం యాష్ పాయింటు వద్దనైతే ఈ ట్యాక్సు అక్కడి మాఫియానే వసూలు చేస్తుండటం విశేషం.



### హై క్వాలిటీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో....

అధునాతన కంటైనర్ ఏర్పాటు చేసి ,అత్యాధునిక సీసీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కలో ఏ మాత్రం తేడా రాకుండా ఈ ట్యాక్సు వసూలు చేస్తున్నారు. జిల్లాలోనే అత్యంత క్రైమ్ రేటింగ్ గల నగరంగా పేరున్న రామగుండం పారిశ్రామిక నగరంలోనూ ఎక్కడా లేని ఈ తరహా కెమెరాలను ఇక్కడ వినియోగించిటం గమనార్హం.

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్,(నినాదం):** హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు,

ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరిం చింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీ సులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తా రని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ



వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి



డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికా రులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యుర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# రాణా అప్పగింత భారత్ దౌత్య విజయం

**ముంబై :** ముంబయిలో 16 ఏళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఆ దాడికి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవ్వుర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. అయితే, ముంబయి దాడి కేసులో విచారించేందుకు గాను అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్లు పట్టింది. దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది దేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు. బాల్యంలో పాకిస్థాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టెంట్‌గా భారత్‌లో పలుమార్లు పర్యటించాడు. ఇతడికి తన ఇమిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వుర్ సాయం చేసినట్లు- సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబరులో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తొయిబా తోపాటు, డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2009లో వేసిన తొలి ఛార్జిషీటులో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ 2011లో వేసిన ఛార్జిషీట్‌లో మాత్రం తొలిసారి అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్ఐఏ దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడిరచింది. రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అనుమతించింది. అయితే, ఇప్పటికే ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరపు న్యాయవాదులు వాదించారు. అయినప్పటికీ వారి వాదనను కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బ్కెడెన్ కూడా భారత్‌కు రాణాను అప్పగించేందుకు అంగీకరించారు. భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు ఫిబ్రవరి 11న ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో భారత్ విమానం ఎక్కడం అనివార్యమైంది.

జిల్లాలో పలు రేషన్ షాపుల్లో ..

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలం, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసుముకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 85 శాతం బియ్యం పంపిణీ జరిగిందని తెలిపారు. బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. తెల్లరేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్10,(నినాదం న్యూస్):** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా పట్టణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గురువారం మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా, ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాదారం శిబిరాన్ని ఆమె పరిశీలించారు. శిబిరంలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సిబ్బంది, లబ్ధిదారులతో మాట్లాడుతూ శిబిరం నిర్వహణ తీరును సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.
అనంతరం ఆమె ఆరోగ్య శాఖ, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆసుపత్రి వైద్యులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి యొక్క మొత్తం కార్యకలాపాలు మౌలిక వసతుల అవసరాలపై సమీక్ష నిర్వహించారు.
ఆసుపత్రిలో మంచినీటి వసతి తక్కువగా ఉందని గుర్తించి, త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచిస్తూ అధికారులను త్వరితగతిన ప్రతిపాదనను సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యకళాశాల డా మురళి కృష్ణ ,జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సంబశివరావు, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. సంగీత్, అధికారులు అనిల్ ఇంజినీర్లు వైద్యులు పాల్గొన్నారు.

# తీవ్ర పార్కిన్సన్స్ వ్యాధికి ‘డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్’ చికిత్స

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా పార్కిన్సన్స్ వ్యాధి రెండవ అత్యంత న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్. సాధారణ భాషలో వణుకుడువ్యాధి (షేకింగ్ డిసీజ్) అనే ఈ వ్యాధి మెదడులో నాడీ కణాలు దెబ్బదినటం - క్షీణించటం కారణంగా వస్తుంది. దేశంలో వివిధ అధ్యయనాల ప్రకారం ప్రతి లక్ష మంది జనాభాకు 15 నుండి 43 మందిలో ఈ పార్కిన్సన్స్ వ్యాధి ప్రాబల్యం ఉంది. పెరుగుతున్న ఆయుర్దాయం వృద్ధాప్య జనాభాతో, పార్కిన్సన్స్ వ్యాధి భారం మన దేశంలో ఎక్కువగా ఉంటుందని న్యూరో వైద్య నిపుణులు భావిస్తున్నారు. ఈ "వణుకుడు" వ్యాధిని ముందుగా గుర్తించిన డాక్టర్. జేమ్స్ పార్కిన్సన్ పేరున ఈ వ్యాధికి "పార్కిన్సన్స్" వ్యాధిగా నామకరణం చేసి, ఆయన జన్మదినమైన ఏప్రిల్ 11న ప్రపంచ పార్కిన్సన్స్ డేగా జరుపుకుంటున్నారు. ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం సందర్భంగా, హైటెక సిటీలోని యశోద హాస్పిటల్స్, 25 సంవత్సరాలకు పైగా అపారమైన అనుభవం ,వెయ్యి మందికి పైగా పార్కిన్సన్ రోగులు (దేశం, ప్రపంచవ్యాప్తంగా) ఐదీరీ చేయడంలో అనుభవం కలిగిన, సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. రూపమ్ బోర్గోహైన్, మాట్లాడుతూ... ఈ పార్కిన్సన్ వ్యాధి ప్రధానంగా మెదడులో డోపమైన్ ఉత్పత్తి చేసే న్యూరాన్‌లను కోల్పోవడం ,ఇతర న్యూరోట్రాన్స్మిటర్ ఉత్పత్తి చేసే న్యూరాన్‌లను కోల్పోవడం వల్ల వస్తుంది. పార్కిన్సన్ వ్యాధికి ఖచ్చితమైన కారణం తెలియదు కానీ, జన్యు ,పర్యావరణ కారకాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్య కారణంగా ఇది సంభవిస్తుందన్నారు. పార్కిన్సన్స్ వ్యాధి లక్షణాలు.. విశ్రాంతి సమయంలో వణుకు, అన్ని కార్యకలాపాలలో మందగమనం, దృఢత్వం కోల్పోవడం, నడక కష్టం, ప్రసంగం చేతివ్రాత మార్పులు, మలబద్ధకం, వాసన కోల్పోవడం, మూత్ర విసర్జనలో ఆటంకాలు, బిపి, హెచ్చు తగ్గులు, జ్ఞాపకశక్తి ఆటంకాలు వంటివి గుర్తించాలి. నేటికి పార్కిన్సన్స్ వ్యాధికి కచ్చితమైన చికిత్స లేదు. కానీ, లక్షణాలను మెరుగు పరచడానికి, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నయన్నారు. డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ఐదీరీ అనేది పార్కిన్సన్స్ వ్యాధికి ఒక అత్యాధునిక శస్త్రచికిత్స. పార్కిన్సన్స్ లక్షణాలు మందుల ద్వారా నియంత్రించబడని రోగులకు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ఐదీరీ పార్కిన్సన్స్ వ్యాధికి అందుబాటులో ఉన్న అత్యంత ప్రభావవంతమైన శస్త్రచికిత్సల్లో ఒకటిగా డాక్టర్. రూపమ్ బోర్గోహైన్ తెలిపారు. పార్కిన్సన్స్ వ్యాధికి ఈ అత్యంత ప్రభావవంతమైన చికిత్స గురించి డాక్టర్. రూపం బోర్గోహైన్ వివరిస్తూ "డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్" అంటే మెదడులో ఒక చిన్న పరికరం (పల్స్ జనరేటర్)ను అమర్చడం, ఇది కదలికను నియంత్రించే మెదడులోని నిర్దిష్ట ప్రాంతాలకు విద్యుత్ ప్రేరణలను పంపుతుంది. ఈ ప్రేరణలు పార్కిన్సన్స్ వ్యాధి వల్ల కలిగే అసాధారణ మెదడు కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయపడతాయి, వెరీటారు పనితీరును,పార్కిన్సన్స్ రోగుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని డాక్టర్. రూపం తెలిపారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్. రుక్మిణి మృదుల, డాక్టర్. రాజేష్ అలుగోలు, డాక్టర్. శృతి కోలా, డాక్టర్. ప్రసాద్‌లతో ప్రొఫెసర్, డాక్టర్. రూపం బోర్గోహైన్ బృందం 25 సంవత్సరాల పాటు విస్తృత అనుభవాన్ని కలిగి ఉందని అన్నారు..



డా.రూపమ్ బోర్గోహైన్, సీనియర్ న్యూరాలజిస్ట్, డైరెక్టర్ - పార్కిన్సన్స్ డిసీజ్ మూవ్మెంట్ డిసార్డర్ రీసెర్చ్ సెంటర్ యశోద హాస్పిటల్స్

## రామిడి సుధీర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికి అన్నివేళలా, కుటుంబ సభ్యుల అందుబాటులో ఉండి నేనున్నానని భరోసా కల్పించిన ఆదర్శవంతనేతగా రామిడి సుధీర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమ ని కడ్తాల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కేతావత్ హిరా సింగ్ అన్నారు. గురువారం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకులు రా మి డి సుధీర్ రెడ్డి 3 జన్మదిన వేడుకలు సందర్భముగా మైసిగండి మైసమ్మ దేవస్థానం పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధాన రహదారిపై ఆయన ఫ్లెక్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు గడ్డపై అనేక కుల, మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉండి తెలంగాణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప నేత అని తెలిపారు. అనంతరం బాలాపూర్ మండలం అల్మాస్ గూడ కు చెందిన రామిడి సుధీర్ రెడ్డి, తల్లిదండ్రులు రామిడి ఇంద్ర చంద్ర రెడ్డి, శిరీష నవ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రతి సంవత్సరం జ్ఞాపకార్థం క హాస్టల్ విద్యార్థులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు కేతావత్ తులసి రామ్ నాయక్, సుధీర్, చందు, నరేష్, తులసి రామ్ నాయక్, బోనీ శంకర్, వినోద్, స్థానిక నాయకులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి)
ప్రదేశం: హైదరాబాద్, తేది: 07.04.2025 సం/- అధీకృత అధికారి

HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
స్వాధీనత ప్రకటన
తేది: 10-04-2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
తేది: 10.04.2025, ప్రదేశం: మిర్యాలగూడ, యాదాద్రి & గుంటూరు అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
సదరు రుణగ్రహీతలు ఒకవేళ హెచ్‌డిఎఫ్‌సికి పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు హెచ్‌డిఎఫ్‌సి వారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుదు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారి స్వంత బాధ్యతపై ధరలతో కూడిన పర్యవసానముతో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)పై ముందుకు సాగెదరు.
కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుదు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) హెచ్‌డిఎఫ్‌సి వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతర విధములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టము లేదా రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టంలోని తెలిపిన రూల్స్ ప్రకారము కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.
తేది: 10-ఏప్రిల్-2025 ప్రదేశం: హైదరాబాద్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరెల్ (వెస్ట్), ముంబయి-400020



## కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

సంపాదకీయం


కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడిరది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం దమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితర దేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది.

ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్దికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

## నకిలీ విత్తనాలతో జాగ్రత్త

### గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్, (నినాదం):**



ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండిరచిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గు చూపారు. జిల్లాలో రైతులు పండిరచిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండిరచిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండిరచిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది.

## ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

### వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి

**న్యూ ఢిల్లీ, (నినాదం):**

ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప,



ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

## ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

### రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం - పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి



చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజలు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

### నేడు ఒంటిమిట్టలో

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

### - నేడు కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు హాజరు

కడప: ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభిరామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామి వారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు– సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కళ్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు.. కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు– వస్త్రాలతో పాటు– ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## పీడిత జన బాంధవుడు జ్యోతి రావు పూలే

భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, """గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51––52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాధ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహాలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరోముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగు వారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యావంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేడ్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది




సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడిరది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండిరటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు విరీద, ఇన్‌ఛార్జి విరీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

# నేటినుంచి సలేశ్వరం జాతర

### ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

**అచ్చంపేట,ఏప్రిల్10(నినాదం న్యూస్):** చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహాబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్చెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది.

### నేటినుంచి రెండ్రోజులు

# తుంబురతీర్థ ముక్కోటి

**తిరుమల,ఏప్రిల్10(నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు-వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం.

# లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతం



**అచ్చంపేట,(నినాదం న్యూస్):**చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల విరీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశ్కెలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచ్కెత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశ్కెలనికి 60కిలో విరీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ విరీదుగా 30 కిలో విరీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో విరీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో విరీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శ్కెలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశ్కెలం అటవీప్రాంతంలో శ్రీశ్కెలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.విరీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.విరీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.విరీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశ్కెలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి విరీదుగా మన్ననూర్ నుండి 15 కి.విరీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో విరీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్చెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.విరీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.విరీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం విరీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది. ఫరహాబాద్ నుండి పదికిలోవిరీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్యప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు మూడు రోజులపాటు- సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷%-%లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరేట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించారు.

# ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

### రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం

### పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు



**అమరావతి,ఏప్రిల్10(నినాదం న్యూస్):**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్‌రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం.

# నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**కడప,ఏప్రిల్10(నినాదం న్యూస్):** ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కళ్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(నినాదం న్యూస్):** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచు కోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీ యంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నం దున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు.

# వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

### టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

**అమరావతి,ఏప్రిల్10(నినాదం న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా
- నిజామాబాద్ ఏసీపీ

రాజా వెంకట రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాలు మేరకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ఇప్పటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలం తోనైనా, ఎవరైనా ఫోన్లలలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదని తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న ఆక్టల ప్రకా రం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తన డం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంత మంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదని, బిర్యానీ ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొ ట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవ లకు, నేరాలకు పాల్పడుతు, చట్టాన్ని చేతులకు తీసు కొంటున్నారు అది చట్టరీత్యా నేరం అన్నారు. స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకల పాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బందికి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 5వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు



ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్): రఘునాథపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం గ్రామంలో ఖమ్మం అర్బన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాల సేకరణ అంశం మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఏదివి మాట్లాడుతూ రైతులు పత్తి, మిరప మరియు మొక్కజొన్న పంటలలో అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వలన మరియు సేంద్రియ ఎరువులు వాడకపోవడం వలన భూమిలో పోషకాల సమతుల్యం లోపించి రైతులు అధికంగా దిగుబడులు సాధించక పెట్టుబడి ఎక్కువ ఆదాయం తగ్గుతుందని సూచించారు. కావున రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని వాటికి అనుగుణంగా సిఫారసు మేరకు రసాయనిక ఎరువులు మరియు సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం వలన మొక్కకు కావలసినటువంటి సూక్ష్మ పోషకాలు లభ్యత పెరుగుతుందని దాని వలన పంట దిగుబడులు పెరుగుతాయని సూచించడం జరిగింది. ఖమ్మం అర్బన్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి 14 వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్లలో సమస్యాత్మక భూములు లో భూసార పరీక్షలు నిర్వహించడమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే ఉమామహేశ్వర్ రెడ్డి వివి పాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి శిరస్సుయు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్): నేడు (ఏప్రిల్ 11న) నిర్వహించు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్య క్రమము అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 11న ఉదయం 9.00 గంటలకు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలాంకరణ, తదుపరి ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ నిర్వహించబడును. జిల్లాలోని బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలి వేంద్రం ఏర్పాటు

- ప్రభుత్వ వైద్యులు డిడి డాక్టర్ సంఘమిత్ర, రేవంత్



ఆళ్లపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్): వేసవిని దృష్టిలో ఉంచుకొని, వైద్యశాలకు విచ్చేస్తున్న రోగులతో పాటుగా, మండల ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డిడి, డాక్టర్ సంఘమిత్ర ,రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు టెండల్లోనూ సుధూర ప్రాంతాల నుండి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు ప్రజానీకానికి చలివేంద్రం ఏర్పాటు చేయడమే వైద్యారోగ్య ప్రధాన కర్తవ్యమని తెలిపారు.మండలంలోని 12 గ్రామపంచాయతీలో గల 44 గ్రామాల్లో నుండి రోజువారీగా గర్భిణీ మహిళలు, వైద్య చికిత్సల కోసం, వడదెబ్బకు గురైన ప్రజలకు, అనివార్య కారణాలతో ప్రమాదాలకు గురైనా రోగులకు, ప్రజలకు, కూలీలకు పాదాచారులకు సైతం సౌకర్యవంతంగా చలివేంద్రం ఏర్పాటుతో త్రాగునీరు మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందన్నారు. మండుటెండల్లోని వైద్యశాలకు, మండల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు విచ్చేస్తున్న ప్రజానీకానికి, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యంగా భావించి, చలి వేంద్ర ఏర్పాటును చేయడం జరిగిందని గుర్తు చేశారు. వైద్య కేంద్రంలోని చలివేంద్రం మంచి నీటి సౌకర్యాన్ని రోగులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సంఘమిత్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, సూపర్వైజర్ సులోచన, మొబైల్ సిబ్బంది నరేష్, స్టాఫ్ నర్స్ ఆశ వర్కర్లు సులోచన, పార్వతి,రేవతి,రోజా,సునీత, సంజీత,నరేష్, శ్రీధర్, నాగేశ్వరరావు,యాకుబి మాలు, సుగుణవతి, సావిత్రి,రమణ, కావేరి, కృష్ణ కుమారి, చంద్రకళ, సుగుణ, విజయలక్ష్మి, దేవకుమారి, సుక్కమ్మ, సునీత, సావిత్రి, శిరోమణి, రమణ, సీత, సుశీల, ఈశ్వరి, లక్ష్మీకాంత, బుచ్చమ్మ, సుందరమ్మ, వెంకటమ్మ, మౌనిక, అనసూర్య, సమ్మక్క, భారతీ, తిరుపతమ్మ, పద్మ, సత్యవతి, రాంబాయ్, రమాదేవి, బాయమ్మ, రాజకుమారి, రేవతి, సమత, చంద్రకళ, అనసూర్య, బాలమ్మ, సావిత్రి, రాంబాయ్, అనసూర్య, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ ర్యాలీ నిర్వహించాలి

- హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సీపీ సమావేశం



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) : జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ నుండి ప్రారంభమై ఆర్ ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీని ప్రశాంతంగా, అధ్యాత్మికతో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సూచించారు. గురువారం పోలీసు కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ హల్ లో సీపీ హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు, చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు,సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, డ్రోన్ల ను నిషేధించటం జరిగిందన్నారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్,ఆర్య సమాజ్,ఏబీవీపీ,హిందు వాహిని తదితరులు పాల్గొని తమ సమస్యలు అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సాయి కిరణ్ పత్తిపాక,అదనపు పోలీస్ కమీషనర్ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్,ఇంచార్జి అదనపు డీసీపీ(అడ్మిన్ ) మస్తాన్ అలీ, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నిజామాబాద్ ఇన్స్పెక్టర్ లు,సబ్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా పానకాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు



మణుగూరు ఏప్రిల్ 10( నినాదం న్యూస్) : పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం పినపాక మండలం ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో, ఇప్ప పువ్వు బెల్లం పానకాన్ని ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తులో పానకాన్ని ధ్వంసం చేశారు. మణుగూరు మండలంలో పగిడేరు శివారు ప్రాంతాల్లో ఉన్న పెద్ద పెల్లి గూడెంలో ఆదివాసి గిరిజనులు తయారు చేసిన ఎనిమిది వందల లీటర్లు ఇప్ప పువ్వు బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే పినపాక మండలంలో దిగినేపల్లి అటవీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గుడాల్లో తయారు చేసిన 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్టు సిఐ రాజిరెడ్డి పేర్కొన్నారు. అక్రమ మద్యం తయారుకి ఉపయోగించే బెల్లం ఇప్పపువ్వు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమ మద్యం తయారీకి ఉపయోగించే బెల్లం ఇప్ప పువ్వును సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా అక్రమ మద్యం తయారీలో పాల్గొన్న గిరిజనులను అదుపులో తీసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో భవిష్యత్ అంతా బిజెపిదే

- మొన్నటి ఎమ్మెల్సీ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్): తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, బిజెపి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందని, నేడు కెసిఆర్ ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు న్నారని, ఆయన కూడా బిజెపి సత్తా ఏంటో తెలిసి వచ్చేలా చేస్తామని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి ఏంటో చూపెట్టామని, భవిష్యత్తు అంతా బిజెపి దే నని , తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించిందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జామనపల్లి గ్రామంలోని గందె రామారావు కళ్యాణ మండపంలో క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని అడుగుపెట్టనీయమని రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ) కొనసాగుతు న్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్ గూడెం శ్రీనివాస్ గుర్రం కమలాకర్ రెడ్డి మాదాసు శివరామకృష్ణ శ్రీనివాస్ సునీల్ శేఖర్ యుధిష్టర్ శ్రీనివాస్ శంకరయ్య అమరేందర్ రమేష్ సాయి శ్రీకాంత్ సంజీవ్ శ్రీనివాస్ రాజు హరీష్ వినయ్ రవి అరవింద్ పాల్గొన్నారు.

## అమృత్ - 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

- ప్రజా ఆరోగ్య శాఖాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 9 (నినాదం న్యూస్) : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిజామాబాద్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగరవాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ తిరుపతి, డిఈ నగేష్ రెడ్డి,మేఘ ఇంజినీర్ యువరాజ్, ఎఈ వీనావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా సంస్థకు తరలింపు



ఖమ్మం, ఏప్రిల్10( నినాదం న్యూస్): మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా సంస్థకు గురువారం తరలించారు.ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ మెయిన్ గేట్ ముందు ఉన్నటువంటి బస్ స్టాప్ లో నడవలేని మతిస్థిమితం లేని 45 ఏళ్ల మగ వ్యక్తి కొన్ని రోజులుగా బస్ స్టాప్ లో ఉంటున్నాడని ప్రజలు డి డబ్ల్యూ వారికి సమాచారం ఇవ్వగా డి డబ్ల్యూ ఓ రాంగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు బి డబ్ల్యు పనిచేస్తున్న ఎఫ్ఆర్ఓ సునీల్ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ అనాధ వద్దకు చేరుకొని బి డబ్ల్యు ఓ సిబ్బంది అయినా ఎఫ్ ఆర్ వో సునీల్ ఆడమ్ సమక్షంలో అన్నం ఫౌండేషన్ కి తరలించటము జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ షెటర్ల అవకతవకలపై విచారణ చేయాలి

- రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి
- మొగిలిసతీష్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్



కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలో కలెక్టరేట్ ఎదురుగా వున్న రెవెన్యూ షెటర్లలో అవకతవకల పై విచారణ చేసి రెవెన్యూ అధికారులను రిమూవ్ చేయాలి. జిల్లా కలెక్టర్ , కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ, ఫిర్యాదు చేయడం జరిగింది.పట్టణంలో మడిగలు షెటర్లు దుకాణ సముదాయాలు ,రెవెన్యూ షెటర్ల లో అవకతవకలపై విచారణ చేసి రెవెన్యూ అధికారుల పై చర్య తీసుకోవాలి. రెవెన్యూ క్లబ్ రెవెన్యూ ప్రాపర్టీ లో బ్యాంకు, హెూటల్, 37 ఇంటి నెంబర్లతో ఉన్న రెవెన్యూ ఆస్తులు. ఈ ఇంటి నెంబర్లపై మున్సిపల్ టాక్స్ 2002 నుండి 2024 సంవత్సరం వరకు,23 సంవత్సరాల నుండి 87,25, 532/-లక్షల రూబీలు.కట్టాల్సింది. ఉండగా, నామమాత్రంగా కొంత కట్టి ఓపెన్ చేపించుకోవడం జరిగింది. సంబంధిత అధికారులు వెంటనే మూసివేయాలని అదేవిధంగా మూడు సంవత్సరాలకు ఒకసారి టెండర్లు పెట్టాలి. నిబంధనలు ఉన్నా కూడా పట్టించుకోని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, రెవెన్యూ, అధికారులు పై చర్య తీసుకుంటూ ఎలాంటి టెండర్లు పిలవకుండా 23 సంవత్సరాల నుండి ఒకే వ్యక్తిలపై షెటర్లు ఉండటం. దీనికి సహకరించిన రెవెన్యూ అధికారుల పై పూర్తి విచారణ చేసి అధికారులను రిమూవ్ చేయాలని కోరుతున్నాం. పల్లెల దేవరాజు సమాచార హక్కు చట్టం కార్యకర్త,, మొగిలిసతీష్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్. సభ్యులు ఫిర్యాదు చేశారు.

## పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది

మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ



కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్): కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహెూన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహెూన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకుతీసుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిబాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రాధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



ఖమ్మం, ఏప్రిల్10( నినాదం న్యూస్): అనాధ శవానికి అన్నం సేవా సంస్థ నిరాకులు అంత్యక్రియలు గురువారం నిర్వహించారు.ఇటీవల ఏన్కూర్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని 45 సంవత్సరాల మగ మృతదేహం లభ్యం కాగా పత్రికల ద్వారా గుర్తుపట్టిన కుటుంబ సభ్యులు ఏనుకూరు పోలీసు వారిని సంప్రదించి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల శవగారానికి వచ్చి మృతదేహాన్ని గుర్తుపట్టి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మృతుడి వివరాలు తెలిసిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన చుంచుపల్లి వాసి గోడి విజయబాబుగా ఇతను మతిథిమితం కోల్పోయి 15 సంవత్సరాలుగా ఊళ్ళ మీద తిరుగుతున్నాడని కుటుంబ సభ్యుల కథనం స్వస్థలానికి తరలించి అంత్యక్రియలు చేసుకునే స్తోమత లేక అన్నం ఫౌం డేషన్‌ని సంప్రదించగా కుటుంబ సభ్యుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్ల వస్తువులు చుట్టి పూలదండలతో గౌరవించి కుటుంబ సభ్యుల సమక్షంలో భలేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ చైర్మన్అన్నంశ్రీనివాసరావుపాటుసిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న హనుమాన్ జయంతికి పటిష్ట బందోబస్తు

కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్



కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్): చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీ శనివారంనాడు కరీంనగర్ లో నిర్వహించనున్న శ్రీ వీరహనుమాన్ విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాట్లు చేయనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, టౌన్ ఏసీపీ కార్యాలయంలో గురువారంనాడు డివిజన్ లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయాత్ర సందర్బంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ యాత్ర కరీంనగర్లోని వైశ్య భవన్ ప్రక్కన గల రామాలయం నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్ , టవర్ సర్కిల్ , గంజ్ రోడ్ , రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా , కమాన్ రోడ్ మీదుగా , బస్టాండ్ , తెలంగాణ చౌక్ , ఐబీ చౌరస్తా , కోర్ట్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా , గాంధీ స్టాట్యూ తిరిగి రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నిర్వహించు ఈ యాత్రకు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీసు కమీషనర్ తెలిపారు. యాత్ర నిర్వహించు మార్గం అంతా పోలీసు కమీషనర్ గురువారం నాడు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీలు వెంకటస్వామి టౌన్ , యాదగిరిస్వామి ట్రాఫిక్ , టౌన్ ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఖరీముల్లాఖాన్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకి కల్యాణలక్ష్మి గొప్ప వరం



నేరేడుచర్ల ఏప్రిల్ 10(నినాదం న్యూస్: కల్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే వరమని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులు 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మకు మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి లతో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో నేరేడుచర్ల పట్టణం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళ్తుందని, అర్హులైన పేదలందరూ సన్న బియ్యం తింటున్నారని, నేడు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని,ఉచిత విద్యుత్‌తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి,షేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ సందర్శించిన ఏంఈఓ




**గరిడేపల్లి,ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ లో భాగంగా ఏంఈఓ ఛత్రు నాయక్ జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కీతవారిగూడెం జడ్పిహెచ్ఎస్, యంపీ యుపిఎస్ స్కూల్స్ తాళ్ళ మల్కాపురం,సర్వారం, కుతుబుషపురం, గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలను సందర్శించారు.కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయం,ఐఎఫ్పి ప్యానెల్స్,కిచెన్ షెడ్, గార్డెన్స్‌లను పరిశీలించారు.పిల్లలో సృజనాత్మకతను వెలికితీయాలి అంటే పలు కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.తద్వారా విద్య పట్ల అవగాహన పెంపొందించుకోవ చ్చున్నారు.ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు ఎం. సువర్ణ,టీ.రవీందర్ రెడ్డి, డా,జె.ప్రసన్నకుమారి,యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు బి.గోవింద్, రాజారావు, శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి,నర్సిరెడ్డి, నాగేశ్వర రావు,మంగ,గోవిందు, వీరస్వామి,రంగయ్య,సుధాకర్ రెడ్డి,పిఆర్పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య జంతువులను వధిస్తే కఠిన చర్యలు

**కోదాడ,ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని 33 వ వార్డు లో కొంతమంది వ్యక్తులు జననివాసాల మధ్య ఆవులు ఎద్దులను కోస్తున్నారు. బుధవారం ఆవును ఎద్దులను కోసి వాటి యొక్క వ్యర్థాలు రక్తం కసరా సమీప ంలోని మురికి కాలువలో పడి వేస్తున్నారు. దీంతో భయంకరమైన దుర్వాసన వస్తుంది. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు బుధవారం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వార్డు ప్రజలు మున్సిపాలిటీ అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు.ఈ విషయమై మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజయ్య పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టౌన్ సిఐ కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని తెలిపారు.

## నేడు చింతపల్లికి ఎమ్మెల్యే బాలు నాయక్ రాక

**చింతపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేడు చింతపల్లికి రానున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య తెలిపారు. మార్కెట్ యార్డ్ లో ఉదయం 10.00 గంటలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కొనుగోలు కేంద్రాన్నిసద్వినియోగంచేసుకోవాలనిఆయన కోరారు.

## యువకుడు అదృశ్యం కేసు నమోదు

**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తనుగుల తరుణ్ (22) అనే యువకుడు కనబడుటలేదని తరుణ్ తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన తరుణ్ గురువారం ఉదయం హనుమకొండకు తన కాలేజీకి వెళ్తున్న అని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడని ఆ తర్వాత తరుణ్ మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో అతని తండ్రి కిషన్ అతని సన్నిహితులను విచారించగా తమకు తెలియదని తెలిపారని అలాగే తరుణ్ హనుమకొండలోని వాగ్దేవి కాలేజీలో బీటెక్ చదువు తుండడంతో ఆ కాలేజీలో కూడా విచారించగా కాలేజీకి రాలేదని తెలిపినట్లు పోలీసులు తెలిపారు.మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చి మూడు రోజులు ఉండి 9 వ తేదీన ఉదయం కాలేజీకి వెళ్తానని చెప్పి వెళ్ళినాడని అప్పటి నుండి తరుణ్ ఆచూకీ దొరకడం లేదని అతని తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు యేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.



## అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని అనంతగిరి మండల కేంద్రంలోని గుట్టపై గల అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురువారం తెలిపారు. అభిషేక ,అర్చన ,అన్న ప్రసాద వితరణ, దివ్య పడిపూజ కార్యక్రమాలు వేద పండితుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు ,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.



## చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ

- లంబాడోళ్ల రాందాస్ గా గుర్తింపు
- వర్ధంతి సభలో బాగం
- రజబ్ అలీకి ఘన నివాళి



**ఖమ్మం ఏప్రిల్10(నినాదం న్యూస్):** సుదీర్ఘ కాలం శాసన సభ్యునిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహ్మద్ రజాబ్ అలీ చిరస్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల మదిలో నిలిచిపోయారన్నారు. మహ్మద్ రజబ్ అలీ 29వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో వారి స్వగ్రామం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రజబ్లీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం నుంచి పాపటపల్లి వరకు సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహ్మద్ రజబ్లీ, మాజీ సర్పంచ్, సిపిఐ నాయకులు కూరాకుల నర్సయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో బాగం మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలి నాళ్లలో ఉర్దూ తెలుగు అనువాదకునిగా పనిచేశారన్నారు. తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. ఖమ్మంజిల్లాలో జరిగిన ఆంధ్ర మహాసభ రైతాంగ ఉద్యమంలో, బండి పట్టాల ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర ఏళ్ల పాటు రజబ్ అలీ జైలు జీవితం గడిపారన్నారు. ఖమ్మం నియోజక వర్గం నుండి రెండు సార్లు, సుజాతనగర్ నియోజక వర్గం నుంచి నాలుగు సార్లు శాసన సభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందరన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభా నగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ల రాందాస్ గా పిలుచుకునే వారని 1/2 హేమంతరావు గుర్తు చేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రజబ్ అలీకి మనమిచ్చే సరైన నివాళి అన్నారు. ఇదే గ్రామానికి చెందిన కూరాకుల నర్సయ్య రజబ్ అలీ అనుచరునిగా, గ్రామానికి సర్పంచ్ అనేక ఏళ్లు పనిచేసి ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, అజ్మీర రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు. సిహెచ్ సీతా మహాలక్ష్మి, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబ శివారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ప్రొద్దుటూరి వెంకటరెడ్డి, జూలా వెంకటేశ్వర్లు, బోడా వీరన్న, రజబ్లీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చిమ్మపుడి గ్రామంలో:** మహ్మద్ రజబ్లీ 29వ వర్ధంతి సందర్భంగా చిమ్మపుడి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. 29వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని రజర్అలీ విగ్రహానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి రజబ్లీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, మేకల శ్రీనివాసరావు, బోడా వీరన్న, సిపిఐ గ్రామశాఖ నాయకులు ప్రొద్దుటూరి వెంకటరెడ్డి, జూలా వెంకటేశ్వర్లు, కూరాకుల గోపి, నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సయిజ్ సుంకం పెంచడం దేశ ప్రజలను వంచించడమే: వెంకటేశ్వర్లు




**ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరను 50 రూపాయలు పెట్రోల్, డీజిల్ పై రూ. 2/- చొప్పున పెంచడం దేశ ప్రజలను వంచించడమేనని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, చమురు ధరల పెంపుకు నిరసనగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం రఘునాథపాలెం మండలం మంచుకొండ సెంటర్లో ""కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం"" చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు మర్చిపోయి అధికారం చేపట్టిన తర్వాత పేదలపై మరింత భారాలను మోపి, సంపన్నులకు రాయితీలు పేరుతో కార్పొరేట్ శక్తులకు దోసి పెడుతున్నారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో ధరలు తగ్గించకుండా మరింతగా ఈ ధరల పెంపు దుర్మార్గమైనది. ఇప్పటికే అధిక ధరలతో సతమతమవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ భారం వేయడం "మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా" ఉందన్నారు. ఒకపక్క దేశంలో రైతాంగం గిట్టుబాటు ధరలు లేక కనీస మద్దతు ధర చట్టబద్ధహక్కు కోసం ,రుణమాఫీల కోసం పోరాడుతున్నారు. వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు విద్యార్థులు,యువకులు తదితర అన్ని వర్గాల ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే, పరిష్కరించకపోగా ,ప్రజలపై మరింత భారాలు మోపుతూ ప్రజల మధ్య మత విభేదాలను సృష్టించి, సమాజాన్ని విషపూరితం చేస్తూ ఓట్లు దండుకొని లౌకిక భారతం ధ్వంసం చేస్తు మత రాజ్యాన్ని సృష్టించుటకు,ప్రజల ఆలోచన ప్రక్కదారులు పట్టించుటకు యత్నిస్తున్నారని అన్నారు. పెంచిన వంట గ్యాస్, చమురు ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకురాలు ఆవుల మ0 గతాయి సి.పి.ఐ ఎం.ఎల్. మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కెలోతు .లక్ష్మణ్, పార్టీ డివిజన్ నాయకులు ధరావత లక్ష్మణ్ జరపలా దేవుల, కూరాకుల నరసయ్య ,గుణగంటి వీరబాబు ,పిఓ డబ్ల్యూ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ స్వాతి, పుప్పాల రామారావు, ఇస్లావతూ. రమేష్, .యర సంగి వెంకటరామయ్య. ఆదేపు. సత్యం .లింగన్న బోయిన. రామ్మూర్తి . భూక్య శంకర్ బానోతు రాము.కేలోత్ భజన్ లాల్ కేలోతు రవి చౌ హాన్. బిక్షమయ్య. జాటో తూ. బావ్ సింగ్. ధరావత్ శంకర్. ధరావత రవి ధరావత లలిత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి

**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును నాలుగవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదిక దగ్గర ఉన్న నర్సరీలో పేరుకుపోయిన చెత్తను, రైతు వేదిక పరిసర ప్రాంతాల్లో అనవసరంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న వివిధ రకాల మొక్కలపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు అత్యంత ప్రాముఖ్యతనిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. మనుషులకు మొక్కలే ప్రాణాధారమని, వాటిని కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. నర్సరీలో మొక్కలు నాటేందుకు వాలంటీర్లు పాదులు తీశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదలకు బారాలు పెద్దలకు రాయితీలా?



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్10,(నినాదం న్యూస్):** బీజేపీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేదల పేదలుగానే ఉండిపోయే విధంగా బారాలు మీద బారాలు మోపుతున్నారని అన్నారు. పేదల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుతున్నరని ఇప్పుడు ఏకంగా గ్యాస్ సిలిండర్ పైన అదనంగా 50 రూపాయలు పెంచారు. పెట్రోల్ మీద డీజిల్ మీద ధరలు పెంచుతూ దేశంలోని సామాన్య ప్రజలను ఏమి చేయదలుచుకున్నాడని వారు మండిపడ్డారు. దేశ ప్రధాని కులం, మతం, గుడులు, మసీదులు చర్చిల మీద పెట్టిన శ్రద్ధ సామాన్య నిరుపేదల అభివృద్ధి మీద ఎందుకు పెట్టడం లేదని సిపిఎం పార్టీ ప్రశ్నిస్తున్నదని అన్నారు.

ఒకవైపు ప్రపంచ మార్కెట్లో డీజిల్ పెట్రోల్ బ్యారెల్ ధరలు తగ్గుముఖం పట్టి పరిస్థితుల్లో

మనదేశంలో మాత్రం ఈ రకంగా అడ్డగోలుగా గ్యాస్ ధర పెట్రోల్ ధర డీజిల్ ధర పెంచడం ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక నిర్ణయంగా సిపిఎం పార్టీ భావిస్తూ దీని పూర్తిగా ఖండిస్తున్నాం.. తక్షణమే పెంచిన గ్యాస్ ధరను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కృపా సాగర్ మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి పనిచేసుకొని బ్రతికే పేదలకు పని కల్పించాలని పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాస్, కొండల్ సరోజ, సూర్య కుమార్ పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి: కొల్లు వెంకటేశ్వరరావు



**కోదాడ,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం విచారకరమని తెలుగు రైతు సం ఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం కోదాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామా న్యులు సతమతమౌతున్న తరుణంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెరగటం పెనం మీంచి పొయ్యిలో పడ్డ చందంగా అయ్యిందని అన్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గు తున్న సమయంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం సమంజసం కాదని చెప్పారు. తెలంగాణా నుండి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించి ఇచ్చిన రాష్ట్ర ప్రజల నెత్తిన వంట గ్యాస్ సిలిండర్ పేరిట అదనపు భారం వేయడం భావ్యం కాదని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని, రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు సైతం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గింపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో షేక్ బాబాషరూపుద్దీన్, పెంటి సత్యనారాయణ, కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ



**జవహర్ నగర్ ఏప్రిల్ 10 (నినాదం న్యూస్ ):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ దోభీ ఘాట్ మరమత్తులు, మధ్యంతరంగా నిలిచిపోయిన షెడ్ నిర్మాణ పనులు, రోడ్లు కాలనీ డెవలప్మెంట్ పనుల విషయమై మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌ను శామీర్పేట ప్రాంతంలోని పూడూరు ఈటల నివాసంలో గురువారం కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రతినిధులు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లోని దోబీ ఘాట్ పునర్నిర్మానం కొరకు మరమ్మత్తులు తదితర పనుల కోసం మధ్యంతరంగా నిలిచిపోయిన షెడ్ నిర్మాణ పనులు, రోడ్లు కాలనీ డెవలప్మెంట్ పనుల గురించి ఈటెల రాజేందర్ ని కలవడం జరిగిందని, సమస్యలు మొత్తం ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని వారు సమస్యలను విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. రజకుల అభివృద్ధి కోసం పథకాల గురించి రోడ్లు కాలనీ అభివృద్ధి కోసం సవివరమైన చర్యల కోసం సంబంధిత సిబ్బందిని ఆదేశిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్,కాప్ర మండల అధ్యక్షులు పోలాస సాయికుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్10,(నినాదం న్యూస్):** ఎండాకాలం ప్రజలకు స్వచ్ఛమైన, చల్లని త్రాగునీరు అందించేందుకు 5వ వార్డు వాల్మీకి నగర్, మెయిన్ రోడ్ ప్రాంతంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ క్యాంప్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. వివిధ పనుల మీద బయటికి వచ్చే ప్రజలకు దాహం తీర్చడం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంటోన్మెంట్ వ్యాప్తంగా సొంత నిధులతో వాటర్ క్యాంపులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మరింత మంది ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామన్నారు. మానవసేవే - మాధవ సేవ అని, అన్ని మతాల కన్నా కులాల కన్నా మానవత్వమే గొప్ప అన్నారు. గతంలో తాను పౌండేషన్ ద్వారా ప్రజలకు సేవచేసేవాడిని అని, తనను ఆదర్శంగా తీసుకొని కంటోన్మెంట్ లోని కాంగ్రెస్ నాయకులు సేవాకార్యక్రమాలు చేపడుతుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. సన్న బియ్యం పథకం రాష్ట్రమంతా ప్రారంభం అయిందని కాని ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల హైదరాబాద్ లో ఇంకా ప్రారంభం కాలేదని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే క్లారిటి ఇచ్చారు. నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం కింద 4 లక్షల వరకూ ప్రభుత్వం సబ్సిడితో కూడిన రుణాలు ఇస్తుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** తమ గ్రామంలో గ్రామ కార్యదర్శి చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ గౌని జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తహసిల్దార్ కి ఇచ్చిన వినతి పత్రంలో గ్రామ కార్యదర్శి చేసిన అక్రమాలను వివరించారు. గ్రామంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సమాన వేతనాలు అందించడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వేరే గ్రామపంచాయతీ కి సంబంధించిన వ్యక్తికి తమ గ్రామపంచాయతీ నిధులను తరలించడం జరిగిందని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఖాళీ స్థలాలను ఆన్లైన్ చేయడానికి డబ్బులు దండుకుంటున్నారని ఆయన వినతిపత్రంలో వివరించారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జంగయ్య కోరారు.

## జైబాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ



**కోరుట్ల నినాదం న్యూస్ (ఏప్రిల్ 10):** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసఫ్ నగర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేయించి యూసఫ్ నగర్ గ్రామం నుండి ప్రజలతో కలిసి తిమ్మాయపల్లి వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం చేపట్టారు ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు వచ్చి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంనుచేపట్టామని, రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ముక్కెర లింబాద్రి గుగ్గిళ్ళ సురేష్ ప్రియాంక మండల మహిళా అధ్యక్షురాలు అచ్చ లావణ్య నగునూరి గంగాధర్ ఏలేటి శాశిందర్ రెడ్డి బొల్లె నర్సయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ గంగానర్సయ్య నవీన్ రెడ్డి రాకేష్ రెడ్డి హైస్ల గణేష్ తిమ్మయ్య పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటి ఉపసర్పంచ్ వెంకటి పల్లపు అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం



**అల్వాల్, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం లోని తుర్కపల్లి లో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు మొదటగా బాపు అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా చంద్రశేఖర రావు హాజరైనారు. తదనంతరం కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వారికి విన్నవించారు. రాజ్యాంగ హక్కులను పౌరులకు అందజేయుట భావ ప్రకటనను పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని కల్పించుట రాజ్యాంగంలో పొందు పరచాలని వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్, నిమ్మ అశోక్ రెడ్డి ,బొబ్బిలి సురేందర్ రెడ్డి, కేబుల్ శేఖర్, ఉదయ్ కుమార్, మధు, వెంకటేష్, దేవేందర్, వివిరావు, శకుంతల నాయుడు, కవిత, అరుణ, సంధ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి
## సభలను విజయవంతం చేయండి

- పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్



**చేవెళ్ల, ఏప్రిల్10 (నినాదం న్యూస):** కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని చేవెళ్ల మండల కేంద్రం లో పోస్టర్ ఆవిష్కరణ చేయరు. ఈ సందర్భంగా పీ.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ ఉస్మానియా ధ్రువతార, హైద్రాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా ,మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా బిగి పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారని అన్నారు. సమసమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించు కోలేని మతోన్మాద గుండాలు జార్జి రెడ్డి ని హత్య చేశారన్నారు. ఆయన ఆశ యాల సాధనకై విద్యార్థులు పోరాడాలని, అయన 53వ అమరత్వాన్ని స్మరించు కుంటూ ఈ నెల ఏప్రిల్ 10 నుండి 14 తేది వరకు వర్ధంతి సభలను ఘనంగా జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, చేవెళ్ల మండల కార్యదర్శి మ్యాతరి అశోక్, సమీర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై కంపచెట్లను తొలగిస్తాం

- వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తాం
- మున్సిపల్ కమిషనర్ రమాదేవి



**కోదాడ,ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కోదాడ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి ఉదయాన్నే వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. గురువారం చెరువు కట్టపై కంప చెట్లు మొలిచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావులు కమిషనర్ రమాదేవి దృష్టికి తీసుకువెళ్లడంతో వెళ్లి పరిశీలించారు. కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఉదయం తెల్లవారుజామునే పాఠశాల ప్రారంభిస్తున్నందున వ్యాయామం చేసేందుకు ఎక్కడ కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాయామం చేసే వారికి కోదాడ చెరువు కట్ట ఎంతో ఆహ్లాద భరితంగా ఉంటుందని ఉదయాన్నే సూర్యరష్మి తో పాటు చెరువు అందాలకు వాకింగ్, సైక్లింగ్ చేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రమాదేవి వీలైనంత తొందరగా మున్సిపల్ సిబ్బందితో పిచ్చి చెట్లు, కంపచెట్లను తొలగించి చెరువు కట్టను శుభ్రం చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి భూముల వివాదం, వన్యప్రాణుల సంరక్షణ, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సెంట్రల్ ఎంపవర్ కమిటీకి నివేదిక అందించిన బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు,వారితో పాటు రవికుమార్ యాదవ్ కూడ ఉన్నారు.

– మేడ్చల్ మల్కాజిగిరి, నినాదం న్యూస్

# రహదారులపై ధాన్యం ఆరబోత

- అటకెక్కిన పంటకల్లాల నిర్మాణాలు
- రైతులు ఆసక్తిగా ఉన్న పట్టించుకోని ప్రభుత్వం
- గతంలో నిర్మించిన వారికి బిల్లులు మంజూరు కాలే
- గత్యంతరం లేక రహదారులపై రాశులు
- ప్రమాదాలకు నెలవుగా మారుతున్న ధాన్యం ఆరబోతలు



**కోదాడ( నినాదం):** జిల్లాలో రైతులకు కొత్త చిక్కొచ్చి పడింది. ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలు లేక ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర దక్కాలంటే ధాన్యాన్ని తప్పక ఆరబెట్టుకుని గింజలోని తేమ శాతాన్ని తగ్గించుకోవాలి. అప్పుడే గిట్టుబాటు ధర దక్కే అవకాశాలు మెండు. దీంతో రహదారులు, పాఠశాల మైదానాలు ఇలా ఎక్కడ వీలైతే అక్కడ ధాన్యం ఆరబెట్టుకునేందుకు తంటాలు పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఏ గ్రామం చూసినా రహదారులు, ఖాళీ స్థలాల్లో ఆరబోసిన ధాన్యమే దర్శనమిస్తున్నాయి. రోడ్లపై ధాన్యం ఆరబోతతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏటా కోతల సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కల్లాల నిర్మాణానికి అనుమతులిచ్చినా.. నిధులు విడుదల కాకపోవడంతో ఇవి అటకెక్కాయి.

**ముమ్మరంగా కొనసాగుతున్న వరి కోతలు..**

జిల్లాలో సుమారు 4.31 లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ధాన్యం ఆరబోసేందుకు పొలాల్లో చోటు లేకపోవడం... తడి ఉండడంతో ఎక్కువ మంది రోడ్లపైనే ఆరబోస్తున్నారు. డబుల్ రోడ్లు ఉన్నచోట ఒకవైపు పూర్తిగా ధాన్యం పోస్తుండగా సింగిల్‌రోడ్డు ఉన్నచోట సగం వరకూ పోస్తున్నారు. గ్రామం నుంచి పొలాలు వరకూ ఎక్కడ చూసినా ధాన్యం ఆరబోసి ఉండడంతో వచ్చిపోయే వారికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్లపై ఆరబోస్తే త్వరగా ఎండుతుండడంతో ఎక్కువ మంది రైతులు పోస్తున్నారు.

**ఎండబెట్టేందుకు రహదారులె పంట కల్లాలు..**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ప్రభుత్వం పరంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతున్నాయి. రైతులకు కళాలు లేని కారణంగా రహదారులకు కల్వర్టుల పైన మైదాన ప్రదేశాలలో ధాన్యం ఆరుబోసుకొని వాటిని రక్షణకు నానా తంతాలు పడుతున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రం నుండి అమీనాబాద్ మీదుగా త్రిపురవరం వెళ్లే రహదారిపై సుమారు పది కిలోమీటర్ ల మేరా చనుపల్లి వరకు పూర్తిస్థాయిలో ధాన్యం ఆరబోశారు. ఇలా రహదారిపై పోసిన ధాన్యం రాశుల కారణంగా రాత్రివేళ తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సంఘటనలు గతంలో అనేకంగా చోటుచేసుకున్నాయి రైతుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతుల వ్యవసాయ క్షేత్రంలో కల్లాల నిర్మాణాలకు అవకాశం ఇచ్చింది. అయితే కొద్ది మంది మాత్రమే వినియోగించుకోవడం గమనార్హం.

**ప్రభుత్వాలు సమన్వయం లేని కారణంగా..**

అప్పట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేని కారణంగా గత రెండు ఏళ్లుగా ఈ పథకం నిలిచిపోయింది . పథకం అమలులో ఉన్నప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 13,831 మంజూరు కాగా అందులో కేవలం 2369 మాత్రమే పూర్తయ్యాయి. నల్గొండ జిల్లా పరిధిలో మంజూరు అయినవి 6,752 కాగా పూర్తి అయినవి 12, 55, సూర్యాపేట జిల్లాలో మంజూరైనవి 3715 కాగా పూర్తయినవి 825 యాదాద్రి భువనగిరి జిల్లాలో మంజూరైనవి 3364 కాగా పూర్తయినవి 289 .ధాన్యం ఆరబెట్టెందుకు సదుపాయాలు లేకపోవడంతో రహదారణ పక్కన కల్వర్టు లు పైన స్థలాలు తమవే అనిపించుకునేందుకు రైతులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఖాళీ సంచులు పాలిథిన్ కవర్లు వేసి ఆ స్థలం తమదే అనిపించుకునే ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యంగా జిల్లాలో ఎక్కడ చూసినా ఈ సీజన్లో రోడ్డుకు పక్కల ధాన్యం రాశాల ఆరబోసిన దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇరు ప్రభుత్వాలు అన్నదాతల కష్టాలు గుర్తించి ఆ పథకాన్ని పునర్ధిస్తే మేలు జరిగే అవకాశం ఉంటుందని రైతులు పలువురు పేర్కొంటున్నారు

## ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం,
# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) :** ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారన్నారని, ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, దయ, సాహనుభూతి, క్రమశిక్షణ, దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ పర్వదినం ముగిసిన తర్వాత ఆత్మీయ కలయికనే ఈద్ మిలాప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తెలియచేసారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మైనారిటీ ఫంక్షన్ హాల్, ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియచేసారు. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని, ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్ ,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్ మరియు మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్, అంజాద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్10,(నినాదం న్యూస్) :** వేడి–ఆరోగ్యం హీట్‌వేవ్ పై జిల్లా లోని ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలు, వైద్య అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం వాటి వల్ల జరిగే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనే విధానాలపై చర్చించారు. టాస్క్ ఫోర్స్ సమావేశంలో అధిక ఉష్ణోగ్రతల సందర్భాల్లో ఆరోగ్య సౌకర్యాలకు ప్రాథమిక సేవలకు సమర్థమైన యాక్సెస్ కల్పించడం పై చర్చలు జరిగాయి. అధిక ఉష్ణోగ్రతల జాగ్రత్తల గురించి సమయానికి ముందస్తుగా ప్రజలకు హెచ్చరి కలను ఆరోగ్య సౌకర్యాలు ఇన్ చార్జిలకు అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. అంబులెన్సులు, ప్రాథమిక ఆరోగ్య సేవలు, నీరు, ఐస్ ప్యాక్స్, వంటి సామగ్రితో సేవలను అందించడానికి అవసరమైన ముందస్తు చర్యలపై పై కూడా చర్చించారు. రెవెన్యూ, వ్యవసాయం, నీరు శానిటేషన్, కృత్రిమ పోషణ, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐసిడిఎస్, వాతావరణం, సంక్షేమం కాలుష్య నియంత్రణ బోర్డు వంటి ఇతర లైన్ డిపార్ట్మెంట్‌లతో సమన్వయం ఏర్పరచుకోవడానికి సూచించారు. వేడి ప్రభావాలకు ఎక్కువగా దారితీసే మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు బయట జరిగే బహిరంగ కార్యక్రమాల వంటి హాట్ స్పాట్లను గుర్తించడం ఎంతో అవసరమని డా సి ఉమా గౌరీ తెలిపారు . ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను, శీఘ్ర శీతలీకరణ చర్యలను సమర్థంగా ఏర్పాటు చేయడం గురించి కసరత్తు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి నాన్–కమ్యూనికబుల్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మల్లిశ్వరి, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ శోభా రాణి, వెక్టర్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఎన్యూఎచ్ఎం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా గీత,మాతాశిశువు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్రకల, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్) :** రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు మంజూరు చేసేందుకు ఏప్రిల్ 14 వరకు ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు దరఖాస్తుకి ఆధార్, బ్యాంక్ అకౌంట్, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగంలో దరఖాస్తు చేసుకునేవారు లైసెన్సులను జతచేసి రూరల్ ప్రాంతానికి చెందినవారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, అర్బన్ ప్రాంతం లబ్ధిదారులు మున్సిపల్



కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జూన్ 2వ తేదీన లబ్ధిదారుల జాబితా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద పార్టీ నుండి
# దేశాన్ని రక్షించుకుందాం

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి



**చేవెళ్ల ఏప్రిల్ 10(నినాదం న్యూస):** భారతదేశాన్ని మతోన్మాద పాసిస్టు వాదుల నుండి కాపాడుకుని, ప్రజాస్వామ్య స్ఫూర్తి ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి అన్నారు. సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు గురువారం నాడు చేవెళ్ల పట్టణంలో కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఐ చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 11 సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రజాస్వామిక వాదుల మీద ప్రశ్నించే నాయకుల మీద దాడులు హత్యలు జరుగుతున్నాయని ఇది పాసిస్టు విధానాలకు దారితీస్తుందని ఆయన అన్నారు గతంలో లేని విధంగా వామపక్ష నాయకుల మీద దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు చట్టాలను సవరణ ప్రతిపక్ష పార్టీలను సంప్రదించకుండానే సవరణ చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు ఉత్తరాది రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి దక్షిణాది రాష్ట్రాలను వివక్ష చూపడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం ప్రతి పనిలో కనబడుతున్నదని ఆయన అన్నారు.గవర్నర్స్ అడ్డం పెట్టుకొని బిజెపి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను అనేక రకాలుగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఆయా రాష్ట్రాలను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితు లు దేశవ్యాప్తంగా ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. సిబిఐ ఈడి ఎన్ఫోర్స్మెంట్ లాంటి రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితులు గతంలో ఎప్పుడు లేవని ఆయన అన్నారు బిజెపి హటావో దేశ్కు బచావో అనే పద్ధతిలో దేశ ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు మతోన్మాదం నుండి ప్రజలను బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు లింగం మండల కార్యదర్శి సత్తిరెడ్డి మక్బూల్ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బంజార బాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలి
- పార్లమెంట్ సముదాయంలో లక్కిషా కాంశ్య విగ్రహం పెట్టాలి
- మాజీ ఎంపీ.రవీంద్రనాయక్

**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** బంజార, లంబాడాలు మాట్లాడే వాడు బాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని మాజీ ఎంపీ. రవీంద్రనాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశం పై తీర్మాణం చేశారని అయన గుర్తు చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడ దీని అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అయన కోరారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు డిల్లీలో అయన వివిధ సంఘాల జాతీయ బంజార నాయకులతో విషయం పై చర్చించడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రధానమంత్రి, కేంద్ర హెరీంమంత్రితో పాటు కేంద్ర గిరిజన శాఖ మంత్రి, జాతీయ గిరి కమీషన్ సభ్యులకు ఈ మేరకు వినతిప్రతాలు అందించినట్లు వివరించారు. కొన్ని దశాబ్దాల ముందు ఎస్సి, ఎస్టీ లకు కల్పించిన 15 శాతం, 7.5 శాతం రిజర్వేషన్లను ప్రస్తుత జనాభా ప్రకారం 19 శాతం, 12 శాతం వరకు పెంచాలని కోరారు. కేంద్రప్రభుత్వం జాతీయ బంజార హెరిటేజ్ బోర్డు నియమించాలని డిమాండ్ చేశారు. ఈ బోర్డు ద్వార ఇతర మతస్థులవారికి చెందిన భూములను వారి వారి కుటుంబాలకు అప్పగించినట్లే, బంజారల నుండి లాక్కున్న భూములను కూడా వారికే తిరిగి అప్పగించాలన్నారు. గ్రామాలకు, పట్టణాలకు దూరంగా కొండల్లో, కోనల్లో, లోయల్లో కోట్లాది బంజారాలు నివ సించే ప్రాంతా లను రెవెన్యూ పంచాయితీలకు గుర్తించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే మానవాళి రక్షణకు బలిదానం చేసిన చరిత్రకారుడు" లక్కీషా బంజార" కుటుంబానికి చెందిన భూమిలో నిర్మించ బడిన న్యూ ఢిల్లీ పార్లమెంటు భవన సముదాయ పరిసరాల్లో లక్కిష్హా బంజార నిలువెత్తు కాంశ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను
# ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్




**మహేశ్వరం ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పేదలను లూటీ చేసి, కార్పొరేట్ సంస్థల జేబులు నింపే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ధరల పెరుగుదలను నిరసిస్తూ సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐ ఎస్ సదన్ సంతోష్ నగర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై మరో భారం మోపిందని, వంటగ్యాస్ సిలిండర్ ధరలను మళ్లీ పెంచిందని విమర్శించారు. గృహ అవసరాలు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై రూ.50 మేర పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికే పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో సతమతమవుతున్న సాధారణ ప్రజలపై మోడీ సర్కార్ వంటగ్యాస్ ధరలను అమాంతంగా పెంచి తీవ్రమైన భారం మోపిందని విమర్శించారు. మోడీ ధరల మోతతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మోడీ ప్రభుత్వం ధరలను పెంచి పేదల నడ్డి విరిచి కార్పొరేట్ సంస్థలకి లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తుందని ఆయన దుయ్యబట్టారు. మతాల పేరుతో ప్రజలని విభజిస్తూ రెండోవైపు ధరల పేరుతో ప్రజలని లూటీ చేస్తుందని ప్రజలకు ఈ విషయాలు అర్థం కాకుండా బీజేపీ నాయకులు బూటకపు మాటలు చెబుతున్నారని విమర్శించారు. భారత్ ఎగుమత్తులపై ట్రంపు పన్నులు వేస్తుంటే నోరు మెదపడానికి ధైర్యం చేయని మోడీ దేశంలో ప్రజలపై ధరల పెంచుతూ దాడి చేస్తున్నాడని అన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదిలే పరిస్థితి వచ్చిందని, స్టాక్ మార్కెట్లలో ఒక రోజే 20 లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని దేశ సంపద తుడిచిపెట్టుకుపోయింది. ఇవన్నీ మోడీ, ట్రంప్ విధానాల వల్ల అని విమర్శించారు. ధరలు పెంచి ప్రజలనూ ఇబ్బందులకు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని సామాన్య ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అన్నారు. ప్రజల బాగోగులు చూడాల్సిన ఈ ప్రభుత్వం ప్రజలపై భారాల మోపుతూ ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ పై పెట్టిన సుంకాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున కలుపుకొని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ విటల్,ఎం శ్రావణ్ కుమార్, ఎం.మీనా, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కిషన్, ఏ.కృష్ణ,వీ.రాంకుమార్ నాయక్,కె. జంగయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో తరుగు, కోతలు విధించవద్దు

### చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించవద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరి గిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధిం చవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీ కాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఫోటో స్టూడియోల బంద్



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలో ఫోటో స్టూడియోల పెరిగిన పేపర్ ఇంకు, ప్రింటింగ్ ధరలు పెరగడం వల్ల ఒకరోజు బందు పాటించడం జరిగింది దీనికి సహకరించిన ల్యాబ్ ఫోటో ఫ్రేమ్స్ అనుబంధ దుకాణాలు సహకరించడం జరిగింది కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ వారే స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేయడం జరిగింది. పెరిగిన రేట్లు గురువారం నుండి అమలులోకి వస్తాయని తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రధాన కార్యదర్శి లాడేరవి, సలహాదారుడు కేదార్ రెడ్డి, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ కొప్పుల కనకారావు, నాగిశెట్టి రమేష్ ,నైస్ రఫీ, రాజ్, వేణు, మాటురిరంజిత్ , గాలి పల్లి స్రవంతి, స్రవంతి జిల్లా ప్రెసిడెంట్ తుమ్మ చందు భూమన్న పటేల్, మధుసూదన్ గౌడ్, ఫోటో వీడియో గ్రాఫర్సఆల్బమ్ డిజైనర్స్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.

## గౌడ మహిళా ఆడపడుచును అవమానించిన వారిని శిక్షించాలి



**ఖమ్మం, ఏప్రిల్10(నినాదం న్యూస్):** గౌడ మహిళా ఆడపడుచున్న అవమానించిన వారిని శిక్షించాలని మేకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తూలుపునూరు దానయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పతు0 అందించారు. ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రా మ రామాలయములో వీడీసీ సబ్యులు, రామాలయం పూజారి ఇరువురు కూడా గౌడ మహిళలను శ్రీరామ నవమి రోజున దేవాలయ ములో కుంకుమార్చన చేస్తుండగా వారిని అడ్డుకొని వెళ్ళగొట్టినారు. గౌడ ఆడబిడ్డలను అవమానిచిన సంఘ టనపై రాష్ట్ర వ్యాప్తముగా గౌడ సంఘాలు రగిలిపోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే చెట్లు గీయ రాదని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వారు చెట్ల పన్ను రద్దు చేసినా గాని వీరి ఆగడాలకు అంతులేకుండా పోయినది గౌడ మహిళల మనోభావాలు దెబ్బ తినేల ప్రవర్తించిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలి. బాధితు లకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తముగా ఆందోళనలు చేపట్టిన్నాము వీడీసీ వ్యావస్తను రద్దుచేయాలని ఇట్టి విషయాన్ని సీఎం గారికి టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌కి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకవెళ తాము ఐన న్యాయం జరగకపోతే మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కి పిర్యాదు చేయటము జరు గుతుంది . ఈ వీడీసీ ఆగడా లపై మేధావులు ప్రజలు ప్రజా స్వా మిక వాదులు ప్రజా సంఘాలు అన్ని కుల వర్గ సంఘాలు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాను.

## దుష్ప్రభావాలు లేని సహజ వైద్యం హోమియోపతి

### ప్రముఖ హెూమియో వైద్యులు డా: శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా హెూమియోపతి వైద్య విధానానికి అధిక ప్రజాదరణ ఉందని, సహజ ప్రకృతి వనరుల నుంచి సేకరించిన ఔషధాలతో రోగ కారణ మూలాలను గుర్తించి ఖచ్చితమైన వైద్యం అందించేందుకు హెూమియోపతి ఉపయుక్తంగా ఉంటున్నదని, ఈ విధానంలో హెూమియో ఔషధాలు వాడడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని నగర ప్రముఖ హెూమియోపతి వైద్యులు డా శ్రీనివాస్ అన్నారు. లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రపంచ హెూమియోపతి దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాల క్రమంలో హెూమియోపతి వైద్యంలో సకారాత్మక మార్పులు రావడంతో రోజు రోజుకు హెూమియో పై ప్రజలకు నమ్మకం పెరగడం హర్షణీయమని అన్నారు. లీడ్ ఇండియా అధ్యక్షుడు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ హెూమియోపతి పితామహుడు డా: శామ్యూల్ హెన్‌మన్ చొరవతో వెలువడిన హెూమియోపతి వైద్య విధానంలో ఆధునిక పరిశోధనల ఫలితంగా మెరుగైన వైద్య సేవలు అందించ బడుతున్నాయని, ప్రజలకు ఈ వైద్య పట్ల క్రమంగా నమ్మకం పెరుగు తున్నదని హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డా: ఎస్ మనోహరాచారి, కార్యవర్గ సభ్యులు మహెందర్‌లు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా హెూమియోపతి వైద్యుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషదాయకం అని అన్నారు. తర్వాత డా శ్రీనివాస్‌ను లీడ్ ఇండియా బాధ్యులు ఘనంగా సన్మానించారు.

## పిల్లల భవిష్యత్ కోసం రేకుల షెడ్డు నిర్మాణం

- దాతలు ముక్క నవీన్ స్వాతి చేతుల మీదుగా ప్రారంభం
- సాయి మానసిక పాఠశాల సేవలు అభినందనీయం



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే రెండు లక్షల 50 వేల రూపా యలతో నిర్మించిన ఐరన్ రేకుల షెడ్డు, వరం డాను హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ముక్క నవీన్,,డాక్టర్ శ్రీమతి స్వాతి పుణ్య దంపతుల ప్రథమ పుత్రుడు కీర్తిశేషులు ముక్క నివేష్ జ్ఞాపకార్థం నిర్మించిన రేకుల షెడ్డు, వరండాను వారి తాతయ్య డాక్టర్ కృష్ణమూర్తి , నానమ్మ ముక్క అరుణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, అమెరికాలో రోడ్డు ప్రమాదంలో ముక్క నివేష్ చనిపోవడం ఎంతో బాధాకరమైన విషయం అని, ఆయన జ్ఞాపకార్థం మా దివ్యంగా పిల్లల ఆశ్రమంలో ఆయన పేరుపై పిల్లలకు ఉపయోగపడే పెద్ద రేకుల షెడ్డు, వరండా నిర్మించడం ఎంతో గొప్ప విషయం, గొప్ప నిర్ణయం అని ఆయన అన్నారు. కీర్తిశేషులు ఒక్క నివేష్ ఆ పరమాత్మని సన్నిధిలో ప్రశాంతంగా ఉండాలని, ఆయన ఆత్మ ఆ భగవంతుని సన్నిధిలో సేద తీరాలని, ఇంత పెద్ద సహకారాన్ని అందించిన డాక్టర్ ముక్క నవీన్ డాక్టర్ శ్రీమతి స్వాతి దంపతులకు మా పేరెంట్స్ కమిటీ తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసీ చైర్ పర్సన్

### ఓదెమ్మ మృతి బాధాకరం పుల్లూరి స్వప్న సదానందం...



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల వినోద్ నానమ్మ అయిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలు పుల్యాల ఓదెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట తాజా మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవం



**వెల్గటూర్,ఏప్రిల్10(నినాదం న్యూస్):** రాజక్కపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతలు,ఆటపాటల మధ్య గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల్లో సీట్ సాధించిన ఐదుగురు విద్యార్థులను మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగరాజు,సహెూపాధ్యాయురాలు రోజా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత గ్రౌండింగ్ ప్రక్రియ త్వరగా చేయండి

- సమస్య పరిష్కారం కాకుంటే రోడ్డెక్కి పోరాటం చేస్తాం
- అధికారులకు వినతి పత్రం ఇచ్చిన దళిత బందు సాధన సమితి



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో గురువారం దళిత బందు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే చేయాలని వినతి పత్రం అందించినట్లు దళిత బంధు సాధన సమితి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబందు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు పేర్కొన్నారు. గతంలో దళిత బంధు రెండో విడత నిధుల కోసం దళితులంతా ఏకమై రోడ్డు ఎక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళిత బందు నిధులు మంజూరు చేయాలనీ జనవరి 27 న ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసిందని వారు అన్నారు. అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలు ట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ సరిగోమ్ముల విజయ్ అకినపల్లి శిరీష ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు

### ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గాదె గుణసాగర్



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు అందిస్తుందని ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినసాగర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిదిలోనీ దర్మారం ప్రాంతానికి చెందిన శనిగరపు రాజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమై నడవడానికి కూడా కష్టంగా వుండి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శనిగరపు సమ్మయ్య కు వీల్ చైర్ ను అందజేశారు. విద్యా వైద్యం ఉపాధి లక్ష్యంగా గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనిమధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని కాలు కోల్పోయిన వికలాంగులకు జైపూర్ ఫుట్ ను అందించడం తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలలో మెగా వైద్యశిబిరాల తో పాటు కంటి చూపు లేని వారికోసం ఉచితంగా శస్త్రచికిత్స లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ రెండవ వార్డు కార్పోరేటర్ మారెపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం

### ఎంపీడీవో వెంకటేశ్వరరావు



**వెల్గటూర్,ఏప్రిల్10(నినాదం న్యూస్):** గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ఉపాధ్యాయులు ముద్రించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు,మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్,ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్యలతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే ఉచిత నాణ్యమైన విద్య మరియు వివిధ రకాల సౌకర్యాలను గ్రామంలోని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్,పైడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్య,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నీరాజనం

### సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుభాష్ నగర్ మెయిన్ రోడ్డులో గల హనుమాన్ టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 1,2,20,23 డివిజన్ల మీదుగా రెడ్డి గార్డెన్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,తాజా మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం,మెతుకు కాంతయ్యా, చింతల కిషన్, అటెపు వేణు,కోడూరి రవీందర్ గౌడ్, లింగమూర్తి,జంగపెల్లి మల్లయ్య,కాశెట్టి శ్రీనివాస్, దామోదర్, గుండటి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్య గ్రామీణ అంచనాపై అవగాహన



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం మోత్కులగూడెం గ్రామంలో ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మరియు అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్రవేత్త డా,,మహేష్, కెవికె కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ గార్ల మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన, అభినయ, వందన, విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ, దక్షిత, సాయి ప్రసన్న, హారిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా, సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్-1 లో ప్రీ స్కూల్ మేళా



**జమ్మికుంట, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జమ్మికుంట మం డలంలోని మడిపల్లి అంగన్వాడి సెంటర్-1లో ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక శారీరక నైపుణ్యాలను ప్రదర్శిం పజేసి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇం గ్లీష్ మీడియం విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడు తామని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీష అంగన్వాడి టీచర్లు భోగ కరుణ నమిండ్ల కవిత గంగారపు తిరుపతమ్మ, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** రీజనింగ్ ఆప్టిట్యూడ్ వలన విద్యార్థులకు చాలా కీలకమైన అంశాలని వారికి విజయాలను అందించడంలో విశేష పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇంటర్నేషనల్ రీజనింగ్, ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రేత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా వారి మేధస్సుకు కొలమానంగా రీజనింగ్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ అంశాలలో విద్యార్థులకు చాలా లాభాలు చేకూరుతాయని అభిప్రాయపడుతూ ముఖ్యంగా విద్యార్థులకు సృజనాత్మకతతో పాటు కొత్త ఆలోచనలు పెంపొందిస్తూ నిర్ణయాత్మక శక్తిని పోషిస్తుందని తెలుపుతూ వారు అవలంభిస్తున్న విద్యా విధానానికి గొప్ప ప్రతీకా అని అభివర్ణించారు. ఈ విషయానికి ఉన్న విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పలు సం స్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తు ఈ విద్యను అందిస్తున్నామని చెప్పారు. పతకాలు సాధించిన విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించి పాఠశాలకు వన్నె తెవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తు న్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చకపోవడం .రైతాం గం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలిసి ఆయన కరీం నగర్ జిల్లా కలెక్టర్ కు తక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని , ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఏ రోజు కూడా ముందు జాగ్రత్తలు తీసుకున్న పాపాన పోలేదని అధికార పార్టీ మంత్రులు గానీ, శాసనసభ్యులుగాని జిల్లా అధికార యంత్రాంగం ను హెచ్చరించక పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

### మహిళల్లో మొటిమలు

# ఎలా వస్తాయో తెలుసా..?

### షాకింగ్ విషయాలు మీకోసం..!



మొటిమలు ఒక సాధారణమైన చర్మ సమస్య అయినా మహిళలలో ఇది ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా మారుతుంది. ముఖ్యంగా ముఖంపై వచ్చే మొటిమలు అందాన్ని దెబ్బతీసేలా ఉంటాయి.
ఇది కేవలం బయట చర్మాన్ని ప్రభావితం చేసే సమస్య కాదు దాని వెనుక ఆరోగ్య సంబంధిత, హార్మోన్లతో సంబంధమున్న పలు కారణాలు ఉంటాయి. మహిళల్లో మొటిమలు ఏర్పడే ముఖ్యమైన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేది మహిళల్లో సాధారణంగా కనిపించే హార్మోన్ల సమస్య. ఇది సంతానం పొందే శక్తికి సంబంధించిన అవయవాలపైనే కాదు.. ముఖం మీద కూడా ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితిలో ఆండ్రోజెన్ అనే పురుష హార్మోన్ స్థాయి ఎక్కువవుతుంది. ఫలితంగా చర్మంలో సెబమ్ అనే ఆయిల్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మపు రంధ్రాలను మూసివేసి మొటిమలుగా మారుతుంది.

మెనోపాజ్ దశలో మహిళల శరీరంలో ఎస్ట్రోజన్, ప్రొజెస్టెరాన్ వంటి హార్మోన్ల స్థాయిలు గణనీయంగా మారుతుంటాయి. ఈ హార్మోన్లలో వచ్చే తేడాలు చర్మాన్ని ప్రభావితం చేస్తూ మొటిమలకు దారి తీస్తాయి. ఎస్ట్రోజన్ స్థాయి తగ్గితే చర్మం పొడిబారుతుంది.. సెబమ్ ఉత్పత్తి ఎక్కువై మొటిమల రూపంలో బయటపడుతుంది.

చాలా మంది మహిళల్లో నెలసరి రాకముందు లేదా సమయంలో మొటిమలు వచ్చే సమస్య కనిపిస్తుంది. దీనికి కారణం శరీరంలోని హార్మోన్ల మార్పులు. ఈ దశలో సెబమ్ ఉత్పత్తి పెరిగి చర్మాన్ని ఆక్రమించేసే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మానసిక ఒత్తిడి శరీరంలోని కార్టిసోల్ అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేయిస్తుంది. ఈ హార్మోన్ సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. దీని వల్ల చర్మం ఆయిలీగా మారి మొటిమల ఏర్పాటుకు దోహదం చేస్తుంది. రోజూ ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళలు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొనవచ్చు.

సంతాన నియంత్రణ మాత్రలు శరీరంలోని హార్మోన్ల నిర్మాణాన్ని మార్చగలవు. తరచూ పిల్స్ తీసుకోవడం వలన హార్మోన్ల సమతుల్యత తప్పిపోయి మొటిమలు వచ్చే అవకాశం పెరుగుతుంది. కొన్ని సందర్భాల్లో మాత్రలు ఆండ్రోజెన్ స్థాయిని పెంచేలా పనిచేయవచ్చు.

చర్మానికి సరిపడని స్కిన్ కేర్ ఉత్పత్తులు వాడటం కూడా మొటిమలకు కారణం అవుతుంది. రాత్రివేళ మేకప్ తీసి శుభ్రం చేయకపోవడం వల్ల చర్మపు రంధ్రాలు మూసివేయబడి మలినాలు చేరతాయి. అలాగే రసాయనాలతో తయారైన క్రీములు, ఫౌండేషన్‌లు కూడా చర్మానికి హానికరం కావచ్చు.

ఎక్కువగా చక్కెర, కొవ్వు పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ స్థాయి పెరిగి అది చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. ఇలా జంక్ ఫుడ్ ఎక్కువగా తినేవారిలో మొటిమలు రావడం కామన్‌గా కనిపిస్తుంది.

మొటిమల సమస్య కొన్ని కుటుంబాల్లో వారసత్వంగా వస్తుంది. మీ తల్లిదండ్రుల్లో ఎవరైనా ఈ సమస్యతో ఇబ్బంది పడ్డారా అంటే మీకూ వచ్చే అవకాశం ఉంది. పర్యావరణ కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి కూడా చర్మానికి హాని చేసి మొటిమలుగా మారుతాయి. ఈ కారణాలను గుర్తించి వాటిని నియంత్రించగలిగితే మొటిమల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు.

## చేపలు బాగా తింటున్నారా?



**నాన్ వెజ్ ప్రియులకు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఇష్టంగా తింటూ ఉంటారు.. చేపలు ఆరోగ్యానికి చాలా మంచివి. తరుచుగా చేపలు తీసుకోవడం వలన గుండె జబ్బులు రావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**

ఎందుకంటే.. అందులో ఉండే ఒమేగా-3 కొవ్వులు, ఇతర పోషకాలు హార్ట్?కి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయి.. చేపల్లో శరీరానికి అవసరమయ్యే మంచి ప్రొటీన్ ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. చేపల్లో ఉండే విటమిన్ డి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపు చేస్తుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

చేపల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తనాళాలను శుద్ధి చేస్తూ వాటిలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. కాబట్టి వారానికి రెండు రోజులు చేపలను తినడం చాలా మంచిదని చెబుతున్నారు. అంతేకాదు, చేపలను తినని వారి కంటే వారానికి రెండు సార్లు చేపలు తినే వ్యక్తులలో గుండెపోటు, గుండె జబ్బుల ముప్పు ఎందుకు తక్కువగా ఉంటుందో వివరించడానికి కూడా ఇది సహాయపడవచ్చని సూచిస్తున్నారు.


తరచూ చేపలు తినడం వల్ల శారీరక ఆరోగ్యమే కాదు.. మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ చేపలను తినే వ్యక్తులు ఎలాంటి మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉంటున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, చేపలు ఒత్తిడి,

# గుండె ఆరోగ్యాన్ని కాపాడే 7 డ్రై ఫ్రూట్స్..

## ఇవి తింటే మీ గుండె సేఫ్..!



**ప్రస్తుత రోజుల్లో అధిక మానసిక ఒత్తిడి, తినే ఆహారం సరైన విధంగా లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ప్రతి రోజు కొద్దిగా ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో అద్భుతమైన ఫలితాలు ఇస్తాయి. ఇప్పుడు అలాంటి ముఖ్యమైన 7 డ్రై ఫ్రూట్స్ గురించి వివరంగా తెలుసుకుందాం.**



వాల్‌నట్స్ మన గుండెకు కావలసిన ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా కలిగి ఉంటాయి. ఇవి గుండెకు మంచిగా పనిచేస్తూ శరీరంలో వాపులను తగ్గిస్తాయి. వాల్‌నట్ తినడం వల్ల రక్త నాళాల ఆరోగ్యం మెరుగవుతుంది.. ఇది గుండె సంబంధిత సమస్యలు రావడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నందున ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి హృదయానికి రక్షణ కల్పిస్తాయి.

బాదాంలో విటమిన్-ఇ, మెగ్నీషియం, హెల్తీ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు 5-6 బాదాం పప్పులు తినడం వల్ల గుండె పని తీరు మెరుగవుతుంది. అంతేగాక ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా నియంత్రించగలవు.

చిన్నదిగా కనిపించే ఎండు ద్రాక్షలు పెద్ద ప్రయోజనాలను ఇస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండెకు మంచివిగా పనిచేస్తాయి. పొటాషియం కూడా పుష్కలంగా ఉండటంతో రక్తపోటు నియంత్రణలో ఇవి సహాయపడతాయి. అలాగే ఇవి గుండెపై ఒత్తిడిని తగ్గించే గుణం కలిగి ఉన్నాయి. ఆప్రికాట్‌లలో ఫైబర్, విటమిన్-ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె నాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫలితంగా గుండెకు రక్తప్రవాహం సజావుగా జరుగుతుంది. ఆహారంలో ఆప్రికాట్‌ను చేర్చడం గుండె ఆరోగ్యానికి మంచిది.. ఇతర శారీరక వ్యవస్థలకు కూడా మేలు చేస్తుంది.

డేట్స్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది.. ఇది రక్తపోటును సమతుల్యంలో ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే ఇవి ప్రాకృతిక చక్కెరలను కలిగి ఉండటంతో శక్తిని ఇస్తాయి.

గుండెపోటు, రక్తనాళాల్లో ఒత్తిడి తగ్గించే గుణాలు డేట్స్‌లో ఉంటాయి. రోజు ఒకటి లేదా రెండు ఖర్జూరాలు తీసుకుంటే చాలు.
పిస్తా పప్పులు ఒమేగా-3 ఫ్యాట్స్‌తో పాటు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి గుండెకు మద్దతు ఇస్తాయి. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజుకు అరగంట నానబెట్టిన 5-6 పిస్తా తినడం మంచిది.

జీడిపప్పులో మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు ఉండటంతో ఇవి గుండెకు మేలు చేస్తాయి. ఇవి శరీరంలో రక్తప్రవాహాన్ని మెరుగుపరిచి, హృదయ సంబంధిత సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. అయితే వీటిలో కొవ్వు ఎక్కువగా ఉండటంతో తగిన పరిమితిలో మాత్రమే తీసుకోవడం మంచిది. ఇవన్నీ సహజంగా లభించే ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్. వీటిని ప్రతి రోజు కొద్దిగా తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



# భారత్-అమెరికా మిషన్ 500



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా మినహా ప్రపంచదేశాలపై తన టారిఫ్స్ మోతను 90 రోజుల పాటు వాయిదా వేసి ఒక కొత్త అధ్యాయానికి తెరతీశారు. దీంతో ప్రపంచ మార్కెట్లు ఊపిరి తీసుకుని ముందుకు సాగుతున్నాయి. ఇదిలాఉంటే, అమెరికా-భారత్ మధ్య భవిష్యత్ వాణిజ్య సంబంధాల్లో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాఫీగా ముందుకు సాగేందుకు ఇరుదేశాలు ఒక అంగీకారానికి రావడానికి సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో ఆటో టారిఫ్ కోతలకు బదులుగా వ్యవసాయ ఉత్పత్తులపై రాయితీలను భారతదేశం కోరుతోంది. ఈ మేరకు అమెరికా నుంచి ఆమోదం లభిస్తే మంచిదని భారత్ అనుకుంటోంది.

భారత్ ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తమ వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా టారిఫ్స్ తగ్గించాలని భారత్ కోరుకుంటోంది. బదులుగా ఆటో దిగుమతులపై విధించే టారిఫ్ తాము తగ్గిస్తామని ఇండియా చెబుతోంది. ఇది కీలకమైన వ్యవసాయ ఉత్పత్తులకు తగిన రక్షణను కల్పిస్తుందని భావిస్తున్నారు. దీనికి సంబంధించి లెక్కల్ని ఖరారు చేయడానికి భారత ఆర్థిక, వ్యవసాయ, వాణిజ్య మంత్రిత్వ శాఖల మధ్య ప్రతిరోజూ సమావేశాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు-సెప్టెంబర్ నాటికి వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయాలని భారత్ కసరత్తు చేస్తోంది. ఐదు నుండి ఏడేళ్లలో దశలవారీగా సుంకం తగ్గింపులను భారత్ ప్రతిపాదిస్తోంది.

ఇదిలా ఉండగా ఇప్పటికే భారత్ - అమెరికా ప్రస్తుతం పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (BTA) యొక్క రూపురేఖలపై చర్చిస్తున్న సంగతి తెలిసిందే ఇది "మిషన్ 500" అనే కొత్త లక్ష్యంలో భాగం. ఫిబ్రవరి 13న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా దీనికి ఇరు దేశాలు అంగీకరించాయి. 2030 నాటికి రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువ అంటే, $500 బిలియన్లకు చేర్చడమే దీని లక్ష్యం. కాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారతదేశపు వ్యవసాయ వస్తువుల ఎగుమతులు $6.04 బిలియన్లుగా ఉన్నాయి.

నినాదం మార్కెట్

### భారత వృద్ధి అంచనాను

# తగ్గించిన మూడీస్




ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ అనలిటిక్స్ భారత జీడీపీ వృద్ధి అంచనాలను తగ్గించింది. అమెరికా ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం కారణంగా ప్రస్తుత ఏడాదిలో దేశ జీడీపీ 6.1 శాతానికి తగ్గుతుందని అభిప్రాయపడింది. భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్నందున అమెరికా సుంకాలు అమలు చేస్తే ఎగుమతులు తీవ్రంగా దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా రత్నాభరణాలు, వైద్య పరికరాలు, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఎక్కువ నష్టాలను ఎదుర్కొనక తప్పదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మార్చిలో అంచనా వేసిన 6.4 శాతం నుంచి 6.1 శాతానికి వృద్ధి అంచనాను సవరించినట్టు మూడీస్ అనలిటిక్స్ తన నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో ఈ ఏడాది ప్రారంభంలో యూనియన్ బడ్జెట్‌లో ప్రకటించిన పన్ను ప్రోత్సాహకాల ద్వారా ఆర్థికవ్యవస్థలో వినియోగం పెంచేందుకు మద్దతు లభిస్తుందని, ఫలితంగా ఇతర ఆర్థికవ్యవస్థలతో పోలిస్తే భారత్ వృద్ధిపై తక్కువ ప్రభావంగా ఉంటుందని వివరించింది. ఇది అమెరికా సుంకాల ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని మూడీస్ అభిప్రాయపడింది. తాజాగా పరస్పర సుంకం అమలును 90 రోజుల పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారు. అయితే, చైనా దిగుమతులపై మాత్రం 125 శాతం సుంకాన్ని తక్షణం అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ ట్రంప్ ప్రభుత్వం అనుసరించే తీరు కారణంగా అనిశ్చితి కొనసాగుతుందని, ఈక్విటీ మార్కెట్లలో అల్లకల్లోలం తప్పదని మూడీస్ తెలిపింది. ఈ పరిణామాల వల్ల కొనుగోలు శక్తి బలహీనపడటం, వ్యాపారాలు అదనపు పెట్టుబడుల విషయంలో వెనక్కి తగ్గవచ్చు. సుంకాలు వాణిజ్య వ్యయాన్ని పెంచడంతో అవి ప్రపంచ వృద్ధి అవకాశాలను కూడా బలహీనపరుస్తాయని మూడీస్ పేర్కొంది.

# ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30

భారతదేశ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో (Q4FY25) నికర లాభం 1.69 శాతం తగ్గింది. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో (Q4 FY24) కంపెనీ రూ. 12,502 కోట్ల నికర లాభాన్ని ప్రకటించగా, తాజాగా రూ.12,293 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఈ క్షీణతకు గల కారణాలను కంపెనీ తన ఫైల్ చేసిన స్టాక్ ఎక్స్ఛేంజ్ నివేదికలో వెల్లడించింది. అలాగే, నికర లాభం త్రైమాసికం ఆధారంగా 1.3 శాతం తగ్గింది.

**కొత్త వ్యూహాలు**

TCS ఆర్థిక స్థితిగతులపై ఉన్న ఈ తగ్గింపును అధిగమించడానికి సంస్థ కొత్త వ్యూహాలు, పెట్టుబడులపై దృష్టి పెడుతూ మార్కెట్లో మరింత విస్తరించాలని భావిస్తోంది. ఇదే సమయంలో TCS FY25 సంవత్సరానికి ఈక్విటీ షేరుకు రూ.30 తుది డివిడెండ్ ప్రకటించింది. ఇది ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కంపెనీ ఇప్పటికే మూడు మధ్యంతర డివిడెండ్‌లు, ఒక ప్రత్యేక



డివిడెండ్ ద్వారా చెల్లించిన రూ.96కి అదనంగా ఉంది.

**ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు**

30వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి, AGM ముగిసిన ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు జరుగుతుందని TCS తెలిపింది. అయితే, కంపెనీ ఆదాయంలో సానుకూల వృద్ధి కనిపించింది. మార్చి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 5.3 శాతం వృద్ధి చెంది రూ.64,479 కోట్లకు చేరుకుందని టీసీఎస్ వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో ఈ ఆదాయం రూ.61,237 కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి, TCS రూ.2,55,324 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

**గత ఏడాదితో పోలిస్తే..**

ఇది గత సంవత్సరంతో పోలిస్తే 6 శాతం వృద్ధి (YoY). ఈ సంవత్సరానికి నికర లాభం రూ. 48,553 కోట్లుగా ఉంది. వార్షిక ఆదాయంలో $30 బిలియన్లను అధిగమించడం ద్వారా TCS ఒక ప్రధాన మైలురాయిని సాధించిందని కంపెనీ తెలిపింది. ఫలితాల ప్రకటనకు ముందు, ఏప్రిల్ 9న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE) TCS షేర్లు 1.64 శాతం తగ్గి రూ.3,239 వద్ద ముగిశాయి. మహావీర్ జయంతి సందర్భంగా గురువారం భారత ఈక్విటీ మార్కెట్లకు సెలవు.

**పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ఒక భారతీయ బహుళజాతి సమాచార సాంకేతిక (IT) సంస్థ. ఇది టాటా గ్రూప్ అనుబంధ సంస్థ. ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30 ప్రకటన1968లో 'టాటా కంప్యూటర్ సిస్టమ్స్' గా స్థాపించబడింది. 2004 ఆగస్టు 25న, ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30 ప్రకటన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మారింది. ఏప్రిల్ 2018లో ఇది 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో దేశంలోనే మొట్టమొదటి ఐటీ కంపెనీగా అవతరించింది. కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.14.17 లక్షల కోట్లు.

## పనికి తగిన ఫలితం లేక ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు అడవి ప్రాంతంలోకి వెళ్లి ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ వారికి పనికి తగిన ఫలితం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పేర్కొన్నారు. గురువారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు దాదాపు నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో మండుటెండలో పనిచేసినా కూలీలకు రోజు వారి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. రోజుకు దాదాపు 270రూ.లు మాత్రమే కూలీ వేతనం అందుతుందని అన్నారు.వేసవికాలం కావడం వలన భూమి గడ్డపార పారలకు తెగకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ,ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలి పడటం లేదని ఆయన తెలిపారు. ఉపాధి కూలీలు ఇంటికి వెళ్లేసరికి మిట్ట మధ్యాహ్నం అవుతుందని ఎండంత కూలీల మీదనే పోతుందని దీనివల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .పాలకులు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలతలతో సంబంధం లేకుండా కనీస రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద యెత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి.

**ధర్మారం ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** ఈ రోజున మధ్యాహ్నం సమయంలో ధర్మారం గ్రామండల కేంద్రం గణేష్ నగర్ లో పేకాట ఆడుతున్న సార్ల లక్ష్మణ్, తూర్పాటి జాన్ పాల్, యాదండ్ల రాజేష్, సంకే భానుచందర్, లను పట్టుకుని వారి వద్ద నుండి 24,900/- రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనది. మరియు ఇందులో నుండి దుదాని తుఫాన్ సింగ్ అను వ్యక్తి పారిపోయినాడు. ఇట్టి వారిని పట్టుకోవడంలో, ఏ ఎస్ ఐ,అబ్దుల్ జలీల్, హెడ్ కానిస్టేబుల్ జి.భూమయ్య, కానిస్టేబుల్స్ మధుసూదన్ రెడ్డి, రజినీకాంత్, నరేందర్ లు పట్టుకున్నారు అని ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపాడు.

## ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సంపత్



**మంథని ఏప్రిల్ 10 (నినాదం న్యూస్ )** మంథని మండలం గుమ్మనూరు గ్రామా నికి చెందిన మంథని సంపత్ ను ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియ మిస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశా రు. ఆర్జీ2 ఓసిపి 3 లో ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మంథని సంపత్ నియామకం పట్ల పలువురు హర్ష చేశారు. ఈ సందర్భంగా మంథని సంపత్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సమస్యలపై అలుపెరుగని పోరాటంచేస్తానని కార్మిక సంక్షేమమే ఏజెండగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఐటీ శాఖ మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ గురుకులంలో డైనింగ్ హాల్ ప్రారంభం.



**ధర్మారం ఏప్రిల్ 10 ( నినాదం న్యూస్)**

**ధర్మారం మండల కేంద్రంలోని గిరిజన మినీ గురు**కుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డైనింగ్ హాల్ ను అధికారులు మండల నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గిరిజన మినీ గురుకుల (బాలికలు) పాఠశాలలో సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేసిందని,విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచడం,హాస్టల్లో మౌలిక వసతులను కల్పించడం వంటి ఎన్నో కార్యక్రమాలు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చేపట్టడం జరిగిందని,ధర్మపురి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కూడా ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందని,అదే విధంగా ఒక డిగ్రీ కళాశాల, ఐటీఐ కలశాల ను కూడా మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని,విద్యార్థులకు సంబంధించి డైట్ విషయంలో కూడా ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,అధికారులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ఎప్పుడూ ఎటువంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

### -అభినందించిన సీఐ సుబ్బా రెడ్డి, ప్రిన్సిపల్ మమత రెడ్డి




**సుల్తానాబాద్, ఎప్రిల్ 10(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పా ఠశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలం పియాడ్ ఎగ్జామ్ లో ప్రతిభను చాటిన విద్యార్థి మాదాసు వైష్ణవిని అభినందించి, మొదటి బహు మతి లెనోవా టాబ్ ను సి. ఐ సుబ్బారెడ్డి , ప్రిన్సిప ల్ మమత రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించి న పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను కనబరచడం చాలా సంతోషంగా ఉంద ని, ఈ పరీక్షల వలన విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయవచ్చునని అన్నారు . ఈ పరీక్షకు ప్రోత్సహించినటువంటి తల్లిదండ్రు లను, ఉపాధ్యాయులను,యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మమత రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మొదటి, ద్వితీయ,తృతీయ బంగారు పథకాలతో మొత్తం గా 81 మంది విద్యార్థులు మా పాఠశాల నుండి ఎంపిక జరగడం మాకు చాలా సంతోషంగా ఉంద ని అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ చైతన్య పాఠశా లల జోన్ ఏజీఎం రా జు,అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్,పాఠశాల డీన్ కుమార్, ఉపాధ్యాయు లు రంజిత్ కుమార్, సుమలత, మానస ఏవో రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలి

- 46 లక్షలతో నిర్మించిన నవ జాత శిశు కేంద్రం ప్రారంభం
- 55 లక్షలతో 40 పడకల ప్రత్యేక వార్డు ఏర్పాటు
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్10(నినాదం):**
రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం ఐఓసిఎల్ సౌజన్యంతో 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, 55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు,12 లక్షలతో కొనుగోలు చేసిన మెకానైజడ్ లాండ్రీ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్ , 2 డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్,సక్షన్ అపారేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యుర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారని కూడా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మనం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700 కు పెరిగిందని, మన దగ్గరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్... కన్నీటి మయం

- గరీబు బిడ్డ మహేష్ క్యాన్సర్ మాయ రోగానికి బలి
- దిక్కుతోచని స్థితిలో భార్య, ఇద్దరు ఆడపిల్లలు
- అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
ఆర్థిక స్తోమత లేకున్నా కాయ కష్టం చేసుకుంటూ సంతోషం గా జీవిస్తున్న ఆ కుటుంబంలో క్యాన్సర్ మహమ్మారి కలకలం సృష్టించింది. కష్టాల్లో బాసట గా నిలుస్తాడని అనుకున్న భర్త మహేష్ క్యాన్సర్ తో మరణించిన వార్త జీర్ణించుకోలేక పోతున్నారు. వివరాల్లోకి వెళ్తే... సుల్తానాబాద్ మండల కేంద్రా నికి చెందిన బత్తిని మహేష్ గౌడ్ సింగిల్ విండో కా ర్యాలయంలో పనిచేస్తూ జీవనోపాధి కొనసాగిస్తు న్నాయి.కనీసం ఉండటానికి సొంత గృహం కానీ, గజం భూమి కానీ లేదు. వీరు ప్రస్తుతం అద్దె గృ హంలో ఉంటూ, జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఇ దే క్రమంలో 7 సంవత్సరం క్రితం బత్తిని మహేష్ గౌడ్ కు రజిత తో వివాహ మై,వీరికి సంతానం ఒ కరు 5 సంవత్సరాలు,మరొకరు రెండు సంవ త్స రాలఆడపిల్లలతో సంసారం సంతోషంగా గడుపు తున్నారు. సంసారం సాఫీగా జరుగుతున్న వీరి కు టుంబంలో క్యాన్సర్ వ్యాధి మృత్యు వు రూపంలో చేరి, మహేష్ గౌడ్ కుటుంబాన్ని అల్లకల్లోలం చేసిం ది. ఇదే క్రమంలో ఈ వ్యాధి నోటి క్యాన్సర్ అని ని ర్ధారణ కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్, కరీంనగర్ ఆసుపత్రులు తిరిగి,దాతల సహకారం తో 10 లక్షలు ఖర్చు పెట్టుకుని ఆపరేషన్ చేయిం చారు.అంత లోనే ఆరు నెలల తర్వాత మళ్లీ మొ దలైన నోటి క్యాన్సర్ వ్యాధితో మహేష్ కు నీరు కా రటంతో ఆస్పత్రి లో చికిత్స చేయించుకుంటూ న రకం అనుభవించారు.ఈనెల 6వ తేదీన రాత్రి స మయంలో బత్తిని మహేష్ గౌడ్ మెదడుకు వెళ్లే న రాలు తెగి,తీవ్ర రక్తస్రావం జరగడంతో వరంగల్ ఎంజీఎం. ఆసుపత్రికి తరలించగా,పరిస్థితి విష మంగా ఉందని వైద్యులు హైదరాబాద్ కు తరలిం చారు. హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గ మధ్య లో మహేష్ గౌడ్ తుది శ్వాస విడిచాడు. మహేష్ మరణం తో భార్య రజిత, ఇద్దరుఆడపిల్లలకు పు ట్టెడు దుఃఖాన్ని మిగిల్చింది.కనీసంమృతదేహాన్ని నైనా సంతోషంగా దహనసంస్కరాలు చేపట్టేందు కు సొంత గృహం లేకపోవడంతో, అద్దె గృహం వ ద్దకు తీసుకు రాగా అద్దె గృహం యజమాని నిరా కరించాడు. దిక్కు తోచని స్థితిలో ఉన్న భార్య రజి త మృతుదేహాన్ని స్మశాన వాటికకు తరలించి, అ క్కడే దహన సంస్కరాలకు సంబంధించిన కార్య క్రమాలు జరిపి,దహనం చేశారు.వీరు వృద్ధాశ్రయం లో తలదాచుకుంటున్నారు. నోటి క్యాన్సర్ వ్యాధి మృత్యువు రూపంలో బత్తిని మహేష్ గౌడ్ ను బ లి తీసుకోవడంతో, భార్య రజిత ఇద్దరు ఆడపి ల్ల లను చూసి సుల్తానాబాద్ పట్టణ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. ఇంతటి దీనగాథ కలిగిన బత్తిని మహేష్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుం చి, పలు సేవా ట్రస్ట్ ల నుంచి ఆదుకోవాలని కోరు తున్నారు. అలాగే ఎవరైనా ఆర్థిక సహాయంఅం దజేయువారు సెల్ నెంబర్ 9177131678, (బ త్తిని మహేష్) ఫోన్ పే గాని, గూగుల్ పే గాని చే యగలరని భార్య రజిత, ఆడపిల్లలు కోరుతున్నా రు.

# 90 శాతం రేషన్ బియ్యం పంపిణీ పూర్తి



**పెద్దపల్లి, ఏప్రిల్ 10(నినాదం)**
పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ మాసం 90 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేశామని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని పెద్ద కల్వల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రాజేశ్వరి రవి నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 90 శాతం వరకు రేషన్ పంపిణీ పూర్తయిందని, సాధారణంగా ప్రతి నెల 15 నుంచి 20వ తారీఖు వరకు రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ నెల సన్న బియ్యం పంపిణీ చేయడంతో నాలుగో తారీఖు ప్రారంభిస్తే నాలుగు రోజులలో 90 శాతానికి పైగా పూర్తయిందని ,సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని అన్నారు.అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 50 వేల విలువైన 2 కిలోలకు పైగా ఎండిన గంజాయి
- ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, ఒక సెల్‌ఫోన్
- ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



**పెద్దపల్లి,ఏప్రిల్10(నినాదం)**
గంజాయి విక్రయిస్తున్న షేక్ ఆసిఫ్ అలియాస్ షేర్ ఆసిఫ్‌ను పెద్దపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.50 వేల విలువైన 2 కిలోలకు పైగా ఎండిన గంజాయి, ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, ఒక సెల్‌ఫోన్, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ తెలిపారు. గురువారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కరుణాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణంలోని బందారికుంటకు చెందిన షేక్ ఆసిఫ్ గత కొన్నేళ్లుగా మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని వెల్లడించారు. ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్న ఆసిఫ్, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. నిందితుడికి గతంలోనూ నేర చరిత్ర ఉందని గుర్తించామన్నారు. 2016 నుండి 2024 మధ్య అతనిపై ఎనిమిది గంజాయి కేసులు నమోదయినట్లు తెలిపారు. అంతేకాకుండా పిడి యాక్ట్ కింద కూడా శిక్ష అనుభవించాడని డీసీపీ తెలిపారు. 2024లో షేక్ షాబాస్‌కు గంజాయి అమ్మిన కేసులో కూడా ఆసిఫ్ నిందితుడని తేలిందని, పోలీసుల నిఘా పెరగడంతో ఆసిఫ్ మొగ్దుంపూర్‌కు మకాం మార్చి కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ఆటో నడుపుతూ రహస్యంగా గంజాయి విక్రయిస్తున్నాడని తెలిపారు. నాగ్‌పూర్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి, దానిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విద్యార్థులు మరియు యువతకు విక్రయిస్తున్నాడని తెలిపారు. మండలంలోని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గంజాయి కోసం ఎదురుచూస్తున్న వారికి వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చి విక్రయిస్తుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నట్లు డీసీపీ కరుణాకర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసిన పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్సై జె.లక్ష్మణ్ రావు, సిబ్బందిని డీసీపీ కరుణాకర్ అభినందించారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి




**నస్పూర్, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలపై గురువారం నస్పూర్ కాలనీ తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. ఆదాని కుటుంబానికి 46వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం సామాన్యుడు నిత్యవసరంగా ఉపయోగించే గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. ధరలు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నిరుద్యోగులు మధ్యతరగతి పేద ప్రజల పై బిజెపి అలంబిస్తున్న విధానాలతో నిత్యవసర సరుకులు భారంగా మారిపోయాయని పేర్కొన్నారు. ప్రజల మీద భారాలను మోపుతూ మోసపూరిత విధానాలను కప్పిపుచ్చుకోవడానికి మత ఉన్మాదులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఫాసిస్టు విధానంతో నోళ్లు మూయిస్తున్నారని అమెరికా బెదిరింపులకు తలొగ్గి వ్యవహరిస్తు ఉన్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధర తగ్గుతుంటే మనదేశంలో ధరలు పెంచడం అత్యంత దుర్మార్గ చర్యగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి లింగం రవి మొగిలి లక్ష్మణ్ దొడ్డి పట్ల రవీందర్ తంగళ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారి.. మురుగుతో ఇబ్బంది



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10(నినాదం న్యూస్):** మంచిర్యాల కార్పొరేషన్ లోని నస్పూర్ వార్డు పరిధిలో జాతీయ రహదారిపై మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. ఓ బేకరీ దుకాణం నుంచి మురుగు నీరు జాతీయ రహదారిపై పారుతుంది. మురుగు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో దుర్గంధ భరితంగా మారింది. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఆసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మురుగు నీరు రహదారిపై రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండపల్లి వాసు

**కోదాడ/అనంతగిరి,ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు ,కార్యక్రమ కోదాడ హుజూర్నగర్ సమన్వయకర్త ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో అనంతగిరి మండల కేంద్రంలో జై బాబు జై భీమ్ జై సం విధాన్ యాత్రను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి వాసు మాట్లాడుతూ....బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చుడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ , రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా గ్రామ గ్రామాన ఈ యాత్ర చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రజల హక్కులను, ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటం మరియు రాజ్యాంగాన్ని రక్షించడం లక్ష్యమే కాంగ్రెస్ పార్టీహింస లేని శాంతియుత విప్లవం భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది అన్నారు. భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిదని, బాబా సాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, మహాత్మా ఇతర స్వాతంత్ర్య సమరయోధుల కృషితో ఇది రూపుదిద్దుకున్న రాజ్యాంగం అన్నారు. ఈ తరుణంలో వారిని స్మరిస్తూ వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ జై బాపు భీం జై సంవిదాన్ అభియాన్ యాత్ర ఉద్దేశమని తెలిపారు. కోదాడ హుజూర్నగర్ అభివృద్ధిలో తిరుగులేదని ప్రజలు కూడా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభివృద్ధిని కొనియాడుతున్నారని వాసు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే స్లాట్ బుకింగ్ పద్ధతి

- **సమయంతో పాటు అవినీతి కట్టడి జరుగుతుంది**
- **మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్10,(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లలు పారదర్శకంగా, అవినీతి రహితంగా, సులువుగా, తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పేర్కొన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని గురువారం నుండి అమలు పరుస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టరు గౌతమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారికి అనుకూలమైన తేది, సమయాన్ని registration. tlangana.gov.in వెబ్‌సైట్ లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్లకు వచ్చే విధంగా ప్రభుత్వం వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కొన్ని సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ద్వారా నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని కలెక్టరు వివరింగా పరిశీలించారు. ఇందులో భాగంగా గురువారం ఎన్ని స్లాట్ లు బుక్ అయ్యాయని కలెక్టరు సబ్ రిజిస్ట్రారర్ ను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏలా జరుగుతుందని ఆన్ లైన్ లో క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెబ్ సైట్ మాడ్యూల్స్ ను ఆన్ లైన్ ప్రక్రియలో దశల వారిగా ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ ఫోటో, స్కానింగ్ చేసే విధానాన్ని కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దారు స్వామి పాల్గొన్నారు.

# మార్గదర్శకాల కనుగుణంగా.. సహకార సంఘాల పునర్విభజన చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్):** సహకార సంఘ మార్గదర్శకాలు ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల. మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ సూచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత అవసరమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డిడిఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డిసిసిబి సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

- **సౌత్ ఈస్ట్ జోన్ హైదరాబాద్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్**

**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నినాదం న్యూస్) :** 12న హనుమాన్ విజయయాత్ర సందర్భంగా నగరంలో శాంతిభద్రతల పరి రక్షణ, యాత్ర సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లపై తో సెంట్రల్ పీస్ సౌత్ ఈస్ట్ జోన్ కోఆర్డినేషన్ సమావేశంలో హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్, అడిషనల్ డిసిపి రఘు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో పీస్ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ మాట్లాడుతూ, శాంతియుత వాతావరణంలో హనుమాన్ విజయయాత్ర నిర్వహించాలని, యాత్ర సందర్భంగా ఎవరైనా కొత్తవారు చేరితే వారిపై దృష్టి పెట్టి సంబంధిత పోలీసు అధి కారులకు ముందు జాగ్రత్త చర్యగా తెలియ జేయాలన్నారు. ఊరేగిపంఉలో డిజె సిస్టమ్లు లేకుండా చూడాలని, సౌండ్ మిక్సర్ లేకుండా పెద్ద సౌండ్ బాక్సులు పెట్టుకోవా లని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు శనివారం వర్షం వచ్చే సూచన ఉందని, ఇందుకోసం జిహెచ్ ఎంసి, ట్రాఫిక్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఊరేగింపులో ఎంతమంది ఎన్ని వాహనాలు వినియోగిస్తున్నారో ముందుగానే ట్రాఫిక్ పోలీసులకు తెలియచేయాలని, నిర్వాహకులు రోప్ పార్టీ సభ్యులకు శిక్షణ నిచ్చి వారిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ యాత్రకు మొత్తం వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు హనుమాన్ యాత్ర సందర్భంగా పీస్ కమిటీ సభ్యులతో ప్రతి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కమిటీ సభ్యులు చకచక్యంగా సహకరించాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్, చంద్రయన్న గుట్ట, యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్, మదన్నపేట్, కురుమ గూడ, మలక్ పేట్, సైదాబాద్, డివిజన్ పరిధిలోని సీసీటీవీ కెమెరాలు, పోలీసులు బందోబస్తు, కమిటీ సభ్యులు, నిర్వాకులు పోలీసులను సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ఏసిపి మహమ్మద్ గౌస్, సైదాబాద్ ఎసిపి డి. వెంకన్న నాయక్, మలక్ పేట్ ఏసిపి శ్యాంసుందర్, సిఐలు, డిఐ లు, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ కిషన్ శర్మ అడ్వకేట్, ఆల్ జోన్స్ చీఫ్ పర్సన్ ఆఫీస్ ముజాఫర్ హుస్సేన్, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా గజవుద్దీన్, అధ్యక్షులు నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ సయ్యద్ అజాజ్ అహ్మద్ ఖాద్రి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, ఎం.కె నాసిరుద్దిన్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పీస్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎండి సలీం ఖాజా, సయ్యద్ అబ్దుల్ ఆజాం, రషీద్ భాయ్, నరసింహ చారి, రషీద్, ప్రమోద్ కుమార్, నర్సింగ్ రావు, సయ్యద్ మాల్తాని, షేక్ మహమూద్, జర్నలిస్ట్ సింగ్ అభిమానులు పోలీస్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

NINADAM CINEMA

# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.

# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**- యాడ్స్ కోసం పనిచేయలేనంటూ.. తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.


# అల్లు అర్జున్.. అట్లీ కాంబినేషన్

**- హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**




కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తునప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# మరో దయ్యం కథతో.. వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# కథాబలం లేకుండా కామెడీ చేయాలనుకున్నారు




సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు కట్టి 'జాక్ కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ పై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు.

# రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సీరిస్ 2




వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురా వాలనే మేకర్స్ ఉన్నారట. రానాతో పాటు అర్జున్ రాంపాల్, కృతి కర్భందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741